www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | గురువారం 25, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 214 | పేజీలు: 08 | వెల: 5/

## బాహుబలి గ్రాండ్ సక్సెస్!

**నిప్పులు చిమ్ముతూ ఎల్‌వీఎం3-ఎం6 నింగికి**

**భారత అంతరిక్ష రంగ చరిత్రలో 6,000 కేజీల బరువైన అతి భారీ శాటిలైట్ ప్రయోగం ఇదే**



సూళ్లూరుపేట,(వార్త వేదిక సూర్య): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) చారిత్రక మైలురాయిని తాకింది. వాణిజ్య ఉపగ్రహ ప్రయోగాల్లో అత్యంత భారీ బరువైన ఎల్‌వీఎం3-ఎం6(బాహుబలి)ను విజయవంతంగా ప్రయోగించి రికార్డు సృష్టించింది. అమెరికాకు చెందిన ఏఎసటీ స్పేస్ మొబైల్ సంస్థ కోసం దాదాపు 6,000 కిలోల 'బ్లూబ ర్డ్ బ్లాక్-2' ఉపగ్రహాన్ని తిరుపతి జిల్లా శ్రీహరికోటలో ఉన్న సతీశ్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి

మిగతా 2లో..



### ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే

## ప్రభుత్వ జీతాలు

- ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారులుగా ఉండాలి
- ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో విద్యా, సంక్షేమ రంగాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య): ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకం అర్హులైన లబ్ధిదారునికి చేరాల్సిందేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. ప్రజల ప్రగతిని దృష్టిలో పెట్టుకొని అధికారులు, ఉద్యోగులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, అయితే నిర్లక్ష్యాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు.

ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే

మిగతా 2లో..



# కేసీఆర్.. రా బిడ్డా... చూసుకుందాం!



- కేసీఆర్ చరిత్ర ఇక ఖతమే
- కొడంగల్ సాక్షిగా ఇదే నా శపథం
- పేడమూతి బోడిలింగం.. నువ్వు కూడా నా గురించి మాట్లాడతవా?
- కెసీఆర్‌కు అధికారం ఇక కల్లనే
- నేనేం పాస్‌పోర్టు బ్రోకర్ దందా చేయలేదు
- అయ్య పేరు చెప్పుకుని మంత్రి పదవి తీసుకోలేదు
- మటన్ కొట్టు మస్తాన్ కు చెప్తా.. అక్కడకు వెళ్లి తోలు తీయ్
- మా సర్పంచులు చీరి చింతకు కట్టి చింతమడకకు పంపిస్తారు
- చదువుతో పాటు అల్పాహారం, భోజనం అందించే బాధ్యత నాది.
- నారాయణపేట జిల్లా కోస్గిలో కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2 లో..



## పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దు

**- డీజీపీ శివధర్ రెడ్డి**

హైదరాబాద్, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య): పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దని తెలంగాణ రాష్ట్ర పోలీసులకు డీజీపీ శివధర్ రెడ్డి, పోలీసు సిబ్బందిని అంతర్గత లేఖ ద్వారా హెచ్చరించారు. సివిల్ వివాదాల్లో (కుటుంబ సంబంధాలు, ఆస్తి విభజన, భూమి వివాదాలు మొదలైనవి) పోలీసులు తలదూర్చకూడదని, అటువంటి విషయాల్లో జోక్యం చేసుకుంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "గీత దాటితే వేటు తప్పదు" అనే సూక్తి గుర్తుచేస్తూ, పోలీసు స్టేషన్లను పంచాయతీ అడ్డాలుగా మార్చి సివిల్ తగాదాలు

మిగతా 2లో..


## నేను తెలంగాణ ప్రజల బాణాన్ని...

### నన్ను ఎవరో ఆపరేట్ చేసే సీన్ లేదు..!



- 2029లో ఎన్నికలు వస్తాయని భావిస్తున్నా. అప్పుడు బరిలో ఉంటాం.
- బీఆర్ఎస్ నుంచి నన్ను ఎందుకు సస్పెండ్ చేశారో కారణం చెప్పలేదు.
- బీఆర్ఎస్‌లో జరిగిన తప్పులకు ఆ పార్టీలో ఉన్నప్పుడు నేను కూడా భాగస్వామినే.

7 లో..



### జనవరిలో జాతీయ రోడ్డు భద్రతా

## మాసోత్సవాలు

### దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉండాలి

- మంత్రులు ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు , జిల్లా కలెక్టర్ లు ,పోలీస్ అధికారులను ,నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలి
- ప్రతి జిల్లాలో చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలి
- రోడ్డు ప్రమాదాలను నివారించి మరణాల రేటును తగ్గించడమే లక్ష్యంగా రోడ్డు నిబంధనల పై అవగాహన కల్పించాలి
- జెటిసిలు, డిటిసిలు, ఎంవీఐ, ఏఎంవీఐలు రోజు వారి కార్యక్రమాల నివేదిక అందించాలి.
- రవాణా శాఖ అధికారుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య): జనవరి 1 నుండి నెల రోజుల పాటు జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాల్లో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టాలని అందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందించాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ అధికారులతో జరిగే జూమ్ సమావేశంలో పేర్కొన్నారు.

ప్రతి గ్రామం నుండి రాజధాని వరకు ఉన్న

మిగతా 2లో..



## పతంగుల పండగకు చెరువులను సిద్ధం చేయాలి

- అభివృద్ధి పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్
- పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలంటూ ఆదేశం

హైదరాబాద్, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య): పతంగుల పండగ నాటికి చెరువులను సిద్ధం చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకూ రాష్ట్ర ప్రభుత్వం పతంగుల పండగ నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. ఈ సారి హైడ్రా

మిగతా 2లో..



## రేవంత్‌వి తప్పుడు మాటలు

**స్పీకర్ దానం నాగేందర్ మాటలను సుమోటాగా తీసుకొని అనర్హుడిగా ప్రకటించాలి**

- తాను కాంగ్రెస్‌లోనే ఉన్నానని దానం చెప్పింది తెలియదా?
- తెలంగాణ ప్రజలకు రేవంత్ క్షమాపణ చెప్పి తీరాలి
- బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ఎంఐఎం రాబోయే రోజుల్లో కీలక మధ్యవర్తి
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు



డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి విలువలు లేవనేది స్పష్టమైంది. తెలంగాణలో విలువలను దిగజారిస్తున్నవి కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు. కండువా కప్పి పార్టీలో చేర్చుకున్న రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో తెలవదని మాట్లాడడం, పార్టీ మారిన ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ లో ఉన్నామని చెప్పడం వారి అనైతికతకు నిదర్శనం. బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అధినేతలు అబద్ధాలు మాట్లాడడం, ప్రజలను తప్పుదారి పట్టించడం పరిపాటిగా మారింది.

నేడు దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తానని చెప్పిన తర్వాత, ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు తప్పుడు మాటలని స్పష్టమైనది. ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి తీరాలి. ప్రజా స్వామ్యంపై గౌరవం లేని ముఖ్యమంత్రి అని స్పష్టమైంది.స్పీకర్ దానం నాగేందర్ మాటలను సుమోటాగా తీసుకొని అనర్హుడిగా ప్రకటించాలి.

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్నారా, బీఆర్ఎస్‌లో ఉన్నారా అన్న విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వానికే స్పష్టత లేకపోవడం దౌర్భాగ్యకరం. తెలంగాణ రాజకీయాల్లో విలువలు క్షీణించే పరిస్థితిని తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుంది. కొంతమంది ఎమ్మెల్యేలు బహిరంగంగా కాంగ్రెస్‌కు చెందినవారమని చెబుతుండగా, స్పీకర్ ముందు మాత్రం తాము బీఆర్ఎస్‌కు చెందినవారమని చెప్పడం పూర్తిగా

మిగతా 2లో..

## నేను కాంగ్రెస్‌లోనే ఉన్నా..

- ఎమ్మెల్యే దానం నాగేందర్ అంగీకారం
- మిగిలిన వారి సంగతితెలియదన్న వ్యాఖ్య



డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య): బిఆర్ఎస్ ఇచ్చిన బి ఫారంపై గెలిచి.. కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న డిమాండ్ నేపథ్యంలో.. తాను కాంగ్రెస్‌లోనే ఉన్నానంటూ మాజీ మంత్రి దానం నాగేందర్ సంచలన వ్యాఖ్య చేశారు. "అవును. నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా. నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ అధి కారంలోకి వస్తుంద"ని వ్యాఖ్యా నించటం విశేషం. అయితే మరి మిగిలిన ఫిరాయింపుదారులు ఎంతమందిఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదన్నారు. వచ్చే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో మజ్లిస్‌తో కలిసి, కాంగ్రెస్ 300 డివిజన్లలో విజయం సాధిస్తుందని, తాను గ్రేటర్ అంతా తిరిగి ప్రచారం చేస్తానని చెప్పారు.


### స్పీకర్ ఏం చేస్తారో?

కాగా తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేసిన నేపథ్యంలోస్పీకర్ ఆయనపై ఏం చర్యలు తీసు కుంటారో చూడాలి. ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు స్పీకర్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై మాత్రం స్పీకర్ ఎలాంటి చర్య తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో తాజాగా దానం చేసిన వ్యాఖ్యలను స్పీకర్ పరిగణనలోకి తీసుకుంటారో, లేదో చూడాలి.

### జల ద్రోహంపై సమాధానం చెప్పలేక

## రేవంత్ నికృష్టపు మాటలు

- కోవర్ట్ బతుకు రేవంత్ రెడ్డిది
- తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను బొందపెట్టడం ఖాయం
- రేవంత్ రెడ్డివ్యాఖ్యలపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విరుచుకుపడిన కేటీఆర్
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గొంతుకోసి, సొంత జిల్లాకే దగా చేస్తున్న రేవంత్ రెడ్డి
- తన నిర్వాకం బయటపడటంతో తట్టుకోలేక అహంకారంతో దగుల్బాజీ కూతలు



హైదరాబాద్, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచేసిన అహం కార పూరిత, నీచమైన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర జల హక్కులను కాపాడటం చేతగాని దద్దమ్మవు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గొంతుకోసి, సొంత జిల్లాకే దగా చేస్తున్న రేవంత్ రెడ్డి, తన నిర్వాకం బయట పడటంతో తట్టుకోలేక అహంకారంతో అరుస్తున్నారని, దగుల్బాజీ కూతలు కూస్తున్నారని ధ్వజమెత్తారు. నీటి హక్కులపై రాజీపడ్డ విషయాన్ని బయటపెడితే సమాధానం చెప్పలేక చిల్లర డైలాగులతో చిందులు తొక్కడం రేవంత్ నైజమని కేటీఆర్ విమర్శించారు.

తెలంగాణ సోయి లేని, రాష్ట్ర ప్రయోజనాలను రక్షించలేని కోవర్ట్ బతుకు రేవంత్ రెడ్డిదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. అడ్డంగా దొరికిపోవడం, ఆగమాగం కావడం, అడ్డదిడ్డంగా వాగడం ఆయనకు అలవాటేనని మండిపడ్డారు. రాష్ట్రంలో విధ్వంసక పాలనతో ప్రజలను చావగొడుతున్నారని, వికృత మనస్తత్వంతో చావులు కోరుకుంటున్న నీచమైన వాగుడును చూసి జనం చీదరించుకుంటున్నా ముఖ్యమంత్రికి బుద్ధి రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిపోయిన 'ఓటుకు నోటు' దొంగవని, అదే నీ స్థాయి అంటూ రేవంత్ రెడ్డి గతాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. పనికిమాలిన శపథాలు చేయడం, తీరా సమయం వచ్చాక పత్తా లేకుండా పారిపోవడం రేవంత్‌కు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. రాబోయే శాసనసభలోనూ, జనసభలోనూ ప్రతిచోటా కాంగ్రెస్

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# కేసీఆర్.. రా బిడ్డా... చూసుకుందాం!





**కొడంగల్:** "కేసీఆర్..రా బిడ్డా. రా. చూసుకుందాం! రెండేళ్లు ఫాంహౌస్‌లో పండినాయన మొన్న వచ్చి,నా సంగతి తేలుస్తా. తోలు తీస్తా అంటున్నాడు. రా బిడ్డా. రా.. కొడంగల్‌లో తేల్చుకుందం. ఆయన కొడుకంటున్నాడు. నేను బయటకు రావడం లేదు. దాక్కున్నాడంటున్నాడు. పేడ మూ తోడా.. నా గురించి మాట్లాడతావ్? నీ యవ్వ నీ ముఖం ఎప్పుడైనా చూసుకున్నవ్ రా అద్దంలో. పేడమూతి బోడిలింగం! నువ్వు కూడా నా గురించి మాట్లాడతవా?" అంటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్‌ను దునుమాడారు. కొడంగల్ వేదికగారేవంత్ చేసిన ప్రసంగం, కేసీఆర్‌కు విసరిన సవాళ్లు.. పెట్టిన శాపనార్థాలు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.

రేవంత్‌రెడ్డి ఏమన్నారంటే..నిండు మనసుతో మీరు ఆశీర్వదించి గుండెల్లో పెట్టుకోవడం వల్లే ముఖ్యమంత్రి హోదాలో మీ ముందు నిలబడ్డా. కొడంగల్ నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మాట ఇస్తున్నా. చదువుకున్న వారికి ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు ఇక్కడ ఇండస్ట్రియల్ దేశంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసుకుందాం.

ఎన్నికలప్పుడే పార్టీలు, పంతాలు.ఎన్నికలు ముగిసాయి. ఇక పార్టీలు పంతాలు లేవు.అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని



పోదాం. మన నియోజకవర్గంలో ఎవరిపై వివక్ష చూపొద్దు. చిన్న చిన్న సమస్యలు ఉంటే పక్కన పెట్టండి. గ్రామ కక్షలకు తావు లేకుండా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధిచేసుకుందాం.

కొడంగల్ వేదికగా 12706 మంది సర్పంచులకు సూచన చేస్తున్నా. చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు, మేజర్ గ్రామ పంచాయతీలకు రూ. 10 లక్షలు స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ అందిస్తా. ముఖ్యమంత్రి నిధుల నుంచి నేరుగా సర్పంచులకే ఫండ్ అందిచే బాధ్యత నాది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులకు ఇది అదనం.సర్పంచుల గౌరవం పెంచాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం.




ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేద కుటుంబానికి సన్న బియ్యం అందిస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. 9నెలల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించాం.మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం.కోటి మంది మహిళలకు కోటి చీరలు అందిస్తున్నాం.సంక్షేమ పథకాలు ఎవరికి అందకపోయినా సర్పంచులు ప్రభుత్వం దృష్టికి తీసుకురండి.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చూసే బాధ్యత నాది.

చదువొక్కటే మన జీవితంలో మార్పు తెస్తుంది%ొ% జీవితాల్లో వెలుగులు నింపుతుంది. అందుకే పిల్లలను చదివించండి.. మీ పిల్లలు అధికారులై తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి. వచ్చే అకడమిక్ నుంచి చదువుతో పాటు అల్పాహారం, భోజనం అందిచే బాధ్యత నాది.

పదేళ్ల పాలనలోకేసీఆర్ మనకు అన్యాయం చేశారు. పాలమూరును పడావు పెట్టారు. పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదు. తొడుక్కోవడానికి చెప్పులు, వేసుకోవడానికి బట్టలు లేని వాళ్లకు వేల కోట్ల ఆస్తులు వచ్చాయి తప్ప పాలమూరుకు నీళ్లు రాలేదు. పడావు పెట్టిన ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పనులు మొదలయ్యేలా చర్యలు చేపట్టాం. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు పదేళ్లలో వాళ్లు చేసిన అప్పులు మన ముందు ఉన్నాయి.నా కోపాన్ని దృష్టిలో పెట్టుకుని పగ సాధించాలనుకుంటే, రాష్ట్రానికి నష్టం జరుగుతుందని ఊరుకున్నా.

ఫామ్ హౌస్ లో బందీగా మారిన ఆయన, వాళ్ల పాపాన వారు పోతారని ఊరుకున్నా. చాలా రోజుల తరువాత బయటకు వచ్చి తోలు తీస్తానని మాట్లాడుతున్నాడు.మా సర్పంచులు చీరి చింతకు కట్టి చింతమడకకు పంపిస్తారు.సోయిలేని మాటలు.. స్థాయి లేని విమర్శలు. ఒక్కటైనా ప్రజలకు పనికొచ్చే మాటలు మాట్లాడలేదు. పదేండ్లు పాలమూరుపై పగబట్టి.. పాలమూరు అభివృద్ధిని అడ్డుకున్నాడు.

మటన్ కొట్టు మస్తాన్ కు చెప్తా. అక్కడకు వెళ్లి తోలు తీయ్.నలభై ఏండ్ల అనుభవంతో మాట్లాడే మాటలు ఇవేనా? మాకు మాటలు రాక కాదు. మర్యాద ఉండదని మాట్లాడటం లేదు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా అంటున్నాడు.ఇదేం దుబాయ్ పాస్ పోర్ట్ బ్రోకర్ దందా కాదు. నేనేం పాస్ పోర్టు బ్రోకర్ దందా చేయలేదు.. అయ్య పేరు చెప్పుకుని మంత్రి పదవి తీసుకోలేదు.. మేం కక్ష రాజకీయాలు చేయం. ఎవరి పాపాన వాళ్లే పోతారని మా పని మేం చేసుకుంటున్నాం. అయినా మా జోలికి వస్తే మా కార్యకర్తలు ఊరుకోరు. నల్లమల నుంచి వచ్చి జెడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత ముఖ్యమంత్రిని అయ్యా.

కొడంగల్ వేదికగా సవాల్ విసురుతున్నా.2029 ఎన్నికల్లో 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 87 సీట్లతో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తా. 150 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 100 కుపైగా స్థానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తా. ఇదే నా సవాల్.. చేతనైతే కాస్కో బిడ్డా.నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కు అధికారం ఇక కల్లనే. బీఆరెస్, కేసీఆర్ చరిత్ర ఇక ఖతమే. కొడంగల్ సాక్షిగా ఇదే నా శపథం.

పది మందిని వెనకేసుకుని పొంకనాలు కొట్టుడు కాదు..అసెంబ్లీలో చర్చిద్దాం రా. ఏ అంశంపై అయినా అసెంబ్లీలో చర్చించేందుకు మేం సిద్ధం. సభకు రండి.. అర్థవంతమైన చర్చ చేద్దాం. కాళేశ్వరంపై చర్చిద్దామా? కృష్ణా గోదావరి జలాలపై చర్చిద్దాం,.టెలిఫోను ట్యాపింగ్ పై చర్చిద్దామా రండి.సొంత చెల్లెలి భర్త ఫోన్ ట్యాపింగ్ చేశారని వాళ్ళింటి ఆడబిడ్డనే చెబుతోంది. సొంత చెల్లెలికి సమాధానం చెప్పలేని కేటీఆర్ నాకు సవాల్ విసురుతున్నాడు. మీ గ్రాండ్రింపులకు, బెదిరింపులకు భయపడేది లేదు.తోలు తీసుడు కాదు..మీ తోలు సంగతి చూసుకోండి.చాలా రోజుల తరువాత బయటకు వచ్చి,తోలు తీస్తానని కేసీఆర్ మాట్లాడుతున్నాడు.మా సర్పంచులు చీరి చింతకు కట్టి చింతమడకకు పంపిస్తారు జాగ్రత్త.

మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలి.

## జల ద్రోహంపై సమాధానం చెప్పలేక రేవంత్ నిక్కృష్టపు మాటలు

మొదటి పేజీ తరువాయి..

చేస్తున్న జలద్రోహాన్ని ఎండగడతామని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రానికి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని, పౌరుషం గల బిడ్డలుగా ప్రశ్నిస్తామని పునరుద్ఘాటించారు. తాము ఆత్మగౌరవం లేని ఢిల్లీ బానిసలం కాదని, రైతన్నల హక్కులకు భంగం కలిగితే భగ్గున మండుతామని హెచ్చరించారు. తిట్లు, బూతులతో డైవర్షన్ డ్రామాలు ఆడుతూ ప్రజలను తమాషా పట్టించడం ప్రతిసారి సాగదని, జనం అన్నీ గమనిస్తున్నారని ఆయన తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని తొక్కి నారతీస్తారని, 2028 ఎన్నికల్లో ఆ పార్టీని బొంద పెట్టడం ఖాయమని కేటీఆర్ జోస్యం చెప్పారు. మరో వందేళ్ల దాకా పుట్టగతులు లేకుండా కాంగ్రెస్‌ను పాతిపెట్టడం తథ్యమని ఆయన హెచ్చరించారు. ఎన్ని బూతులు తిట్టినా, ఎన్ని డ్రామాలు ఆడినా తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ తన పోరాటాన్ని ఆపబోదని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దు

(మొదటి పేజీ తరువాయి)

సెటిల్ చేస్తే ఎవరైనా (హోం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ) బాధ్యుడవుతారని హెచ్చరించారు. "సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయి. ప్రతి పోలీసుకూ ఇది తెలుసు. అయినా వాటిపై దృష్టి సారించి, పోలీసు స్టేషన్‌లను సెటిల్మెంట్ సెంటర్లుగా మార్చడం తప్పు. ఇలాంటి ఫిర్యాదులు వస్తే, పార్టీలు/పంచాయితీలకు మళ్లించాలి" అని పేర్కొన్నారు. ప్రస్తుతం వివాదాలను పరిష్కరించిన స్టేషన్లు, అధికారులపై తక్షణమే వేటు (కఠిన చర్యలు) పడుతుంది. ఎస్పీలు, సీపీలు, హోం గార్డులు – ఎవరూ మినహాయింపు లేదు." అని తెలిపారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదు. అక్రమాలు, నీతి లోపాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే... అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుంది. మన ప్రవర్తన యూనిఫామ్‌కు గౌరవాన్ని, ప్రభుత్వానికి ప్రతిష్ఠను, సమాజంలో శాంతిని కల్పించాలి" అని కోరారు.

## రేవంత్‌వి తప్పుడు మాటలు

(మొదటి పేజీ తరువాయి)

విలువల్లేని రాజకీయాలకు నిదర్శనం.అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ.., ఒక్క ఓటుతో ప్రభుత్వాన్ని వదులుకోవాల్సిన సందర్భంలోనూ రాజకీయ విలువలకు కట్టుబడిన మహానాయకుడిగా వాజ్‌పేయి గారిని అన్ని రాజకీయ పార్టీలు గౌరవించాయి. రాజకీయాలు కేవలం అధికార సాధనకే పరిమితం కాకుండా, విలువలను రాబోయే తరానికి అందించాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉంది.

గతంలో రాజకీయ ఫిరాయింపులను అరికట్టేలా యాంటీ డిఫెక్షన్ చట్టం తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ. అయితే ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించిన యాంటీ–డిఫెక్షన్‌లా నియమాలను పూర్తిగా పక్కనపెట్టింది. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం. పార్టీలు మారిన ఎమ్మెల్యేలు... తాము ఏ పార్టీలో ఉన్నారో కూడా స్పష్టంగా చెప్పలేని పరిస్థితి రావడం తెలంగాణ రాజకీయాల దౌర్భాగ్యం. గ్రామ పంచాయతీలకు రూ.3000 కోట్లు వస్తాయని కాంగ్రెస్ నేతలు ప్రకటనలు చేస్తున్నప్పటికీ, ఆ నిధులు కేంద్ర ప్రభుత్వమే అందిస్తున్నాయి. 72, 73వ రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలకు నిధులు రావాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు తప్పనిసరిగా జరగాలి. అయితే ఎన్నికలను ఆలస్యం చేయడం వల్లే ఆ నిధులు ఆలస్యం అయ్యాయి. దీనికి పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఎంఐఎం ఎప్పుడూ అధికారంలో ఏ పార్టీ ఉంటే, ఆ పార్టీతో అంట కాగుతుంది. గతంలో బీఆర్ఎస్‌తో దోస్తీ చేసిన ఎంఐఎం,ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతోంది. అసలు ఆ పార్టీలకు నైతిక విలువలే లేవు. గతంలో ఎంఐఎం టిడిపితో కలిసి పనిచేసింది, ఆ తర్వాత బీఆర్ఎస్‌తో సన్నిహితంగా వ్యవహరించింది, ఇప్పుడు కాంగ్రెస్‌తో చేతులు కలుపుతోంది. ఒకప్పుడు కేసీఆర్, అసదుద్దీన్ ఓవైసీ పరస్పరం "మజ్లిస్–బీఆర్ఎస్ దోస్తీ, భాయ్ భాయ్" అంటూ రాజకీయంగా కలిసి తిరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "కాంగ్రెస్ ఈజ్ ముస్లిం, ముస్లిం ఈజ్ కాంగ్రెస్" అని అన్న మాటలే దీనికి నిదర్శనం. మొత్తంగా తెలం గాణ రాజకీయాల్లో బీఆర్ఎస్–కాంగ్రెస్ మధ్య ఎంఐఎం రాబోయే రోజుల్లో కీలక మధ్యవర్తిగా వ్యవహరించే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

## పతంగుల పండగకు చెరువులను సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చేసిన చెరువుల చెంత కూడా పతంగుల పండగను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ నేపథ్యంలో బుధవారం హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తమ్మిడికుంట, కూకట్‌పల్లిలోని నల్ల చెరువులను సందర్శించి పలు సూచనలు చేశారు. చెరువులలోకి నేరుగా మురుగు నీరు చేరకుండా ఎస్‌టీపీ(సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు)ల ద్వారా శుద్ధి జలాలు వచ్చేలా ఏర్పాటు వెంటనే చేపట్టాలని సూచించారు. ఎస్ టీపీలను ఏర్పాటుచేసిన ప్రాంతంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలన్నారు. ఇందుకు చెరువు చెంత ఉన్న ప్రభుత్వ భూమిని వినియోగించుకోవాలన్నారు. పార్కుల అభివృద్ధితో పాటు.. గ్రీనరీని పెంచాలని సూచించారు. ప్రతి చెరువును ఒక పర్యాటక ప్రాంతంలా అభివృద్ధి చేయాలన్నారు. వయసుమళ్లిన వారు సేదదీరే విధంగా కూర్చునే వెసులుబాటుతో పాటు.. నీడ కల్పించాలని.. చిన్నారులు ఆడుకునేందుకు ప్లే ఏరియాలను అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ సూచించారు.

### పతంగుల పండుగ ఏర్పాట్లలో భాగం కావాలి..

పతంగుల పండుగ ఆహ్లాదకర వాతావరణంలో జరిగేందుకు జీహెచ్ ఎంసీ, పర్యాటకంతో పాటు.. వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయంగా పని చేయాల్సినవసరాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులకు సూచించారు. చెరువుల చెంత భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని.. తాగు నీటి వసతితో పాటు.. మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే చెరువులను సందర్శించేందుకు వచ్చిన వాహనదారులు ఇబ్బందులు పడకుండా సులభంగా వచ్చి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్న పార్కింగ్ సౌకర్యాన్ని కమిషనర్ పరిశీలించారు.

చెరువుల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నందున.. అక్కడ దుమ్ము, దూళి ఎగరకుండా నీళ్లు చిలకరించాలన్నారు. వర్షాకాలం పూర్తి అయిన తర్వాత రూపొందుతున్నందున చెరువుల్లో నీటిని నింపేందుకు ఎస్టీపీలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. మూసీ నది ప్రక్షాళనను ప్రభుత్వం చేపడుతున్న వేళ.. చెరువుల మంచినీరు మూసీలో చేరేలా చూడాలన్నారు. ఇన్‌లెట్‌లు, ఔట్‌లెట్ల నిర్మాణంతో పాటు.. పరిసర ప్రాంతాల నుంచి వర్షపు నీరు సులభంగా చెరువులోకి చేరేలా ఛానల్స్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు.

### సంబురాలకు వేదికలౌతున్న చెరువులు

మురుగు నీటితో దుర్గంధభరిత వాతావరణంలో ఆక్రమణలకు గురై చెరువు ఆనవాళ్లు కోల్పోయిన చెరువులను హైడ్రా అభివృద్ధి చేయడంతో సంబురాలకు వేదికలౌతున్నాయి. ఇటీవల బతుకమ్మ ఉత్సవాలకు అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట వేదికైతే.. నేడు సంక్రాంతి సంబరాలకు బతుకమ్మకుంటతో పాటు.. మాధాపూర్‌లోని తమ్మిడికుంట, కూకట్‌పల్లిలోని నల్ల చెరువు, పాతబస్తీలోని బమ్–రుక్న్–ఉద్–దౌలా వేదికలౌతున్నాయి. హైడ్రా మొదటి విడతగా చేపట్టిన ఆరు చెరువుల పునరుద్ధరణలో ఉప్పల్ లోని నల్లచెరువు, మాధాపూర్‌లోని సున్నం చెరువు ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉంది.

పతంగుల పండుగకు చెరువులు వేదికలౌతుండడం పట్ల నగర ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలతో కనుమరుగౌతాయనుకున్న చెరువులు రూపురేఖలను మార్చుకుని విస్తరణకు నోచుకున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. మొదటి విడత చేపట్టిన ఆరు చెరువులు హైడ్రా పనులు చేపట్టక ముందు 105 ఎకరాలుంటే.. ఇప్పుడు 180 ఎకరాలకు విస్తీర్ణం పెరిగాయన్నారు. నగరం నడిబొడ్డున 75 ఎకరాల ఆక్రమణలు తొలగించి చెరువులను అభివృద్ధి చేయడం సాధారణమైన విషయం కాదని పలువురు ప్రశంసించారు.

### ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే

## ప్రభుత్వ జీతాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ జీతాలు వస్తున్నాయని, అందుకే ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారులుగా ఉండాలని అన్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే మానవ సంపద సృష్టి కీలకమని తెలిపారు. అందుకే విద్యారంగంపై ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోందని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్,ల్ నిర్మాణం, ప్రభుత్వ, జిల్లా పరిషత్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాలకు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామని, ఆలస్యం జరిగితే బాధ్యులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గిరిజన రైతుల అభివృద్ధి కోసం ఇందిరా సౌర గిరి జలవికాసం పథకం ద్వారా ఉచిత సోలార్ విద్యుత్, పంపుసెట్లు, డ్రిప్, ప్లాంటేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలే ప్రజా ప్రభుత్వ ధ్యేయం. ప్రజా సంక్షేమమే ప్రతి నిర్ణయానికి కేంద్రబిందువు అని డిప్యూటీ సీఎం అన్నారు.

## బాహుబలి గ్రాండ్ సక్సెస్!

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం'లో ఎర్త్ ఆర్బిట్'(ఎల్ఈవో)లోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో ఇస్రో ఎల్వీఎం 3 రాకెట్ ప్రయోగాల్లో తొమ్మిదో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. కాగా, భారత భూభాగం నుంచి ప్రయోగించిన అతిపెద్ద వాణిజ్య ర్యాకెట్ ఇదేనని, ఇది ఈ 'సీజన్ గిఫ్ట్' అని ఇస్రో చైర్మన్ నారాయణన్ అభివర్ణించారు. ఈ ఉపగ్రహం ద్వారా ప్రపంచంలో ఎక్కడున్నా.. అంతరిక్షం నుంచే 4జీ, 5జీ వాయిస్, వీడియో కాల్స్, సందేశాలు, స్ట్రీమింగ్, డేటా వంటివాటిని ఎవరైనా.. ఏ సమయంలో అయినా పొందేందుకు అవకాశం ఉంటుంది. అమెరికాకు చెందిన ఏఎసటీ స్పేస్ మొబైల్, ఇస్రోకు చెందిన వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్(ఎన్ఎసఐఎల్)ల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఎల్వీఎం3–ఎం6 ర్యాకెట్.. బుధవారం ఉదయం 8.55 గం టల సమయంలో నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకుపోయింది.

### 'బ్లూబర్డ్' పేరే ఎందుకు?

ఏఎసటీ స్పేస్‌మొబైల్ సంస్థకు చెందిన ఉపగ్రహానికి బ్లూబర్డ్ బ్లాక్–2 పేరును నిర్ధారించడం వెనుక ఆసక్తికర విషయం ఉంది. గగనంలో విహరించే పక్షులకు హద్దులు లేనట్టే.. ఈ ఉపగ్రహం ద్వారా వచ్చే పుంజాలకు కూడా ఎలాంటి గౌండ్ టెర్మినళ్లు, ప్రత్యేక ఏర్పాట్లు అవసరం లేదు. అంతేకాదు.. పక్షులకు ఎలాంటి స్వేచ్ఛ ఉంటుందో.. అదేవిధంగా ఈ ఉపగ్రహం ప్రపంచ కమ్యూనికేషన్ కనెక్టివిటీకి స్వేచ్ఛగా సిగ్నళ్లను పంపిస్తుంది. అందుకే.. 'బ్లూబర్డ్' పేరు పెట్టారు.

### 90 సెకన్ల ఆలస్యం వెనుక..

వాహక నౌక ఎల్వీఎం3–ఎం6ను బుధవారం ఉదయం 8.54 గంటలకే ప్రయోగించాలని ఇస్రో నిర్ణయించింది. అయితే.. సాంకేతికపరమైన కారణాలతో ఈ ప్రయోగం 90 సెకన్లపాటు ఆలస్యమైంది. అనంతరం.. 8.55.30 గంటలకు ప్రయోగాన్ని చేపట్టింది.

## జనవరిలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి స్కూల్ , కాలేజి లలో రవాణా శాఖ అధికారి స్వయంగా వెళ్లి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల 20 మంది వరకు మరణిస్తున్నారని మరణాల రేటును జీరో కి తగ్గించడమే లక్ష్యంగా అవగాహన కల్పించాలని తెలిపారు. Nss, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ లను భాగస్వామ్యం చేసి వారిని జనవరి 26 న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంస పత్రంతో సత్కరించాలని తెలిపారు.కార్యక్రమంలో మంత్రులు ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు , జిల్లా కలెక్టర్ లు ,పోలీస్ అధికారులను ,నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పాల్గొనేలా ఆర్టీఏ సభ్యులు ఆహ్వానించాలని సూచించారు.

విద్యార్థులు ,లారీ ,స్కూల్ బస్ డ్రైవర్లు ,అంబులెన్స్ డ్రైవర్లు ముఖ్యంగా డాక్టర్లను ఇన్వాల్వ్ చేయాలని సూచించారు. బీసీ, ఎస్సీ , ఎస్టీ ,మైనార్టీ సంక్షేమ పాఠశాల విద్యార్థులు కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో రోడ్డు భద్రతా ర్యాలీలు, వాక్ థన్ లు , హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు , రిపబ్లిక్ డే వేడుకల్లో రవాణా శాఖ శకటాల ప్రదర్శన ,రంగోలి పోటీలు , క్విజ్ పోటీలు , వ్యాసరచన పోటీలు , సీటు బెల్ట్,కంటి పరీక్షలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు,పాఠశాల బస్సుల భద్రతా తనిఖీలు , పాదచారుల భద్రత అవగాహన , ఓవర్ లోడింగ్ , విద్యార్థులకు వర్క్ షాపులు తదితర కార్యక్రమాలు జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ సమక్షంలో చేయాల్సిన కార్యాచరణ పై చర్చించాలి. చేసిన కార్యక్రమాల ఫోటోలు ,విజువల్స్ విధిగా రవాణా శాఖ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు..సమీక్షా సమావేశంలో రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్,రమేష్ ,శివ లింగయ్య, డిటిసి లు , ఎంవీఐ లు , ఏఎంవీఐ లు పాల్గొన్నారు.

### విలువలకు కట్టుబడిన

## మహానేత వాజపేయి

**- యువనేతలకు వాజపేయి జీవితం ఆదర్శప్రాయం**

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు**

**హైదరాబాద్:** రేపు మన దేశానికి స్ఫూర్తిగా నిలిచిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి గారి 101వ జయంతి. ఈ గొప్ప సందర్భాన్ని పురస్కరించుకుని, ఈరోజు దేశవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో దీపోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణలో కూడా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ పాల్గొన్నారు. బిజెపి తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ గారు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. కాసం వెంకటేశ్వర్లు , పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు , పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఓ.ఎస్. రెడ్డి , సీనియర్ నాయకురాలు బంగారు శృతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఏమన్నారంటే.. మాజీ ప్రధానమంత్రి



భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101 జయంతిని పురస్కరించుకొని ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించాం. రాష్ట్రంలోని అన్ని జిల్లా బిజెపి కార్యాలయాల్లో కూడా దీపోత్సవం జరుపుకుంటున్నాం.

పార్లమెంటులో ఒక్క ఓటుతో ప్రభుత్వం కోల్పోతుందని తెలిసినా, ఇతర పార్టీలకు చెందిన ఎంపీలు కూడా మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నా.. వాజ్‌పేయి రాజకీయంగా నైతిక విలువలకు కట్టుబడి ప్రభుత్వాన్ని తృణప్రాయంగా వదులుకున్నారు. ఒక్క ఓటుతో ప్రభుత్వాన్ని కోల్పోవడం జరిగింది. మళ్లీ నాలుగున్నర సంవత్సరాల తర్వాత ప్రజల్లోకి వెళ్లి ప్రజల మన్ననలతో ప్రధానమంత్రి అయ్యారు.

రాజకీయాలకు అతీతంగా వాజ్ పేయి పాటించిన రాజకీయ విలువలంటే అందరికీ గౌరవం. ప్రత్యేకంగా రాజకీయాల్లో ఉన్న నాయకులు, ఎదుగుతున్న యువకులు, కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు.. వాజ్‌పేయి జీవితాన్ని, వారి ఆలోచనలను ప్రేరణగా తీసుకోవాలి. వాజ్ పేయి మూడు సార్లు ప్రధానమంత్రిగా పనిచేసిన వాజ్ పేయి (1996 – 13 రోజులు, 1998–99, 1999–2004), దేశ ఆర్థిక వ్యవస్థను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారతదేశ స్వరూపాన్నే మార్చేలా నిర్ణయాలు తీసుకున్నారు.దేశ ఆర్థిక వ్యవస్థ ఉన్నత స్థాయికి చేరింది. భారతదేశ స్వరూపాన్ని మార్చే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి, టెలికాం విప్లవం, కొత్త ఎయిర్‌పోర్టులు, సీ పోర్టులు– ఇవన్నీ ఆధునిక భారతదేశ అభివృద్ధిలో ఆయన స్ఫూర్తితో మైలురాళ్లుగా నిలిచాయి.

వాజ్‌పేయి పాలనలో దేశవ్యాప్తంగా అభివృద్ధి వేగవంతమైంది. స్వర్ణచతుర్భుజి ప్రాజెక్టు చేపట్టి జాతీయ రహదారుల ద్వారా అన్ని రాష్ట్రాలను అనుసంధానం చేశారు. అదే దిశలో నేడు మోదీ ప్రభుత్వంలో పీఎం సడక్ యోజన వంటి అభివృద్ధి కార్యక్రమాలు అటల్ బిహారీ వాజ్ పేయి స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయి. భారత దేశానికి స్ఫూర్తిగా నిలిచిన అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దీపోత్సవం ఘనంగా నిర్వహించబడింది. రేపు అన్ని జిల్లా కేంద్రాల్లో కార్యకర్తల సమ్మేళనాలు, వివిధ కార్యక్రమాలు జరిగేలా ఏర్పాట్లు చేయడం జరుగుతోంది.






## శంషాబాద్ను ప్రత్యేక జోన్గా ప్రకటించాలి

**-సీపీఐ నేతల డిమాండ్**

**మైలర్దేవ్పల్లి, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** శంషాబాద్ను ప్రత్యేక జోన్గా ఏర్పాటు చేయాలని సీపీఐ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం శంషాబాద్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్ర గిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ ఈ డిమాండ్ను ప్రస్తావించారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్లో ఉండటంతో పాటు, రైల్వే స్టేషన్, ప్రజలకు అవసరమైన మార్కెట్ సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు సమృద్ధిగా ఉన్నాయని వారు తెలిపారు. ఇలాంటి ప్రాధాన్యత కలిగిన శంషాబాద్ను చార్మినార్ జోన్లో కలపడం సరైన విధానం కాదని అభిప్రాయ పడ్డారు. శంషాబాద్ను ప్రత్యేక జోన్గా ఏర్పాటు చేయడమే కాకుండా, నాలుగు డివిజన్లతో ప్రత్యేక కార్పొరేషన్గా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇది స్థానిక ప్రజలకు మెరుగైన పాలన, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.శంషాబాద్కు ప్రత్యేక జోన్ హోదా కల్పించని పక్షంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని నేతలు హెచ్చరించారు.

### నా జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన
## ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : మేకల మహేష్



**సికింద్రాబాద్, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** ఈ రోజు నా జన్మదిన సందర్భంగా వాట్స్ అప్ మెసేజెస్, కాల్స్, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన నా తోటి మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కుల సంఘ బంధువులకు వివిధ హోదాలో ఉన్న నాయకులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ మరియు ఇలాగే నా పై ప్రేమ ఎప్పటికి కొనసాగాలని కోరుకుంటున్నాను.

## గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
## రెండు రోజులుగా సాగిన జాతీయ సదస్సు

**మొయినాబాద్ మున్సిపాలిటీ, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామ సమీపంలో గల గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రెండు రోజులు గా సాగిన జాతీయ సదస్సు. ఈ సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్ట రెడ్డి చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ప్రొఫెసర్ ఎం. ఎల్. సాయి కుమార్, కేఎం,ఫసిహుద్దీన్ సర్ డైరెక్టర్ జిపిసి కి, రవీంద్ర తివారీ మేడమ్, డీన్. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ.నేషనల్ కాన్ఫరెన్స్ అన్ అడ్వాన్స్మెంట్ ఇన్






ఆటోమేషన్ కమ్యూనికేషన్ అండ్ కంప్యూటర్ అనే అంశం మీద రెండురోజులపాటు ఈ నేషనల్ సదస్సు సాగింది. ఈ సదస్సులో దేశ నలుమూలల నుండి ప్రొఫెసర్లు స్టూడెంట్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఆటోమేషన్లో టెక్నాలజీ ఎంత అడ్వాన్స్ గా ఉంది అని దేశనలుమూలనుండు పేపర్లు ప్రజెంటేషన్ చేయడం దానిపై డిస్కర్స్ చేయడం లాంటిది చేసింది. ఎందుకు ఇలాంటి కాన్ఫరెన్స్ అంటే పోటీ ప్రపంచంలో రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీ అప్డేట్ స్టూడెంట్లకు టీచర్లకు చాలా అవసరం ఇలాంటి ప్రోగ్రామ్ కండక్ట్ చేసినందుకు మొయినాబాద్ గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ వారిని అభినందిస్తున్న అని తెలిపారు.

### క్రైస్తవ సోదరి సోదరిమణులకు
## క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు

**కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్**



**సికింద్రాబాద్, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ సోదరి సోదరిమణులకు బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శాంతి, కరుణ, సహనం, ప్రేమ, విలువలను, ప్రపంచానికి చాటిన ఏసుక్రీస్తు బోధనలు విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేస్తాయి. ఒక వైపు శాస్త్ర సాంకేతిక రంగాలు గొప్పగా పురోగమనిస్తున్న మరో వైపు మానవీయ విలువలు మృగ్యమైపోతున్న నేటి కాలంలో, క్రీస్తూ బోధనలు ఆచరాణియమైనవి ఏసు క్రీస్తు దీవెనలు ప్రజలందరికీ లభించాలని ఆకాంక్షిస్తున్నాను.





### వర్షపు నీటి కాలువ సమస్యకు
# శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**- నియోజకవర్గం ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలర్దేవ్పల్లి, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్లో ఉన్న మైలర్ దేవ్ పల్లి గ్రామంలో బుధవారం భూగర్భ డ్రైనేజ్ మరియు స్టార్మ్ వాటర్ సమస్యపై స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. బృందావన్ కాలనీ, టాటా నగర్, ప్రగతి కాలనీ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు సరైన సీవరేజ్ పైప్లైన్ సామర్థ్యం లేకపోవడం, అలాగే ఈ ప్రాంతం డౌన్ ఏరియాలో ఉండటంతో నీరు నిలిచిపోతూ ప్రజలకు ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యపై స్పందించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హెచ్ఎండబ్ల్యూ ఎస్ & ఎస్ బి, జి హెచ్ ఎం సి అధికారులు, పార్టీ నాయకులు మరియు బస్తీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత సీవరేజ్ పైప్లైన్ మరియు హెచ్ఎండబ్ల్యూ ఎస్ & ఎస్ బి స్టార్మ్ వాటర్ లైన్ సరిపడా సామర్థ్యం లేకపోవడంతో నూతన పైప్లైన్ కోసం అంచనా వ్యయ నివేదిక (ఎస్టిమేషన్) సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పైప్లైన్ వెళ్లే మార్గంలో బస్తీ వాసులతో చర్చించి, వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని పనుల ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. అదేవిధంగా, ప్రైవేట్ భూముల గుండా పైప్లైన్ వెళ్లాల్సి వస్తే సంబంధిత భూస్వాములతో చర్చించి పూర్తి అవగాహన కల్పిస్తూ సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, రావుల భాస్కర్, మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, కొవ్వకుల బాబు, రాము యాదవ్, పుండర్ యాదవ్, జై రామ్, సిహెచ్. దాస్, బిక్షపతి, ఎన్ను శంకర్ రెడ్డి, నరసింహ, మొగులయ్యతో పాటు జి హెచ్ ఎం సి అధికారులు ఎ ఈ నర్సింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ & ఎస్ బి సూపర్వైజర్లు లోక్ నాథ్, రఘు నాయక్ మరియు స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.





# పాతికేళ్ల నాటి స్నేహం.. ఒక్కటైన ‘96-97’ బ్యాచ్ విద్యార్థులు

**ప్రభుత్వ విద్యే మా విజయానికి పునాది**

**శివరాంపల్లి పూర్వ విద్యార్థుల వెల్లడి**

**మురిసిన మిత్రులు.. మెరిసిన జ్ఞాపకాలు**

**మైలర్దేవ్పల్లి, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** స్నేహం ఎన్నటికీ వాడిపోని జ్ఞాపకం.. కాలం గడిచినా మరింత బలపడే బంధమని శివరాంపల్లి జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1996–97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిరూపించారు. రంగారెడ్డి జిల్లా శాతంరాయ్ సమీపంలోని ఎల్.వి.ఎన్ గ్రీన్ అక్రెస్ ఫామ్ హౌస్లో నిర్వహించిన వారి ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా, ఆహ్లాదకరంగా సాగింది.

దాదాపు రెండు దశాబ్దాల విరామం తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆటపాటలతో సందడి చేస్తూ రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో పొందిన క్రమశిక్షణ, విలువలు, గురువుల శిక్షణే తమ జీవితాలకు బలమైన పునాదిగా నిలిచాయని తెలిపారు. అదే తమను నేడు సమాజంలో వివిధ ఉన్నత స్థానాల్లో స్థిరపడేలా చేసిందని పేర్కొంటూ, తమను తీర్చిదిద్దిన గురువుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అలాగే, స్నేహం అనేది అవసరాల కోసం పుట్టేది కాదని, అది మనసులను కలిపే పవిత్రమైన బంధమని అభిప్రాయపడ్డారు. ఎన్నేళ్లు గడిచినా తమ మధ్య ఆత్మీయత ఏమాత్రం తగ్గలేదని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమ్మేళనం కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, తమ పాఠశాల అభివృద్ధి, పేద విద్యార్థుల చదువులకు సహాయం అందించాలనే సామాజిక బాధ్యతను స్వీకరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. చివరగా, ఈ కార్యక్రమం స్నేహానికి మరియు గురుభక్తికి ప్రతీకగా నిలిచిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 1996–97 బ్యాచ్కు చెందిన అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

# మణికంఠ సేవ సమితి నిత్య అన్నదానం - మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

**గురుస్వామి సంతోష్ గౌడ్ సేవలు ప్రశంసనీయం**





**మైలర్దేవ్పల్లి, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** మైలార్ దేవ్పల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్లో మణికంఠ సేవ సమితి నిర్వాహకులు, గురుస్వామి పి. సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమం దాతృత్వానికి ఆదర్శంగా నిలుస్తోంది. అయ్యప్ప స్వామి మాలధారులకు ప్రతిరోజూ 500 నుంచి 600 మందికి భిక్ష అందజేస్తూ మానవత్వం, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తున్నారు. అయ్యప్ప స్వామి దీక్ష కేవలం ఆధ్యాత్మిక సాధన మాత్రమే కాకుండా, మనిషి ఆలోచనలలో, ప్రవర్తనలో మార్పును తీసుకువస్తుందని గురుస్వామి పి. సంతోష్ గౌడ్ తెలిపారు. 41 రోజుల మండల దీక్ష పూర్తయ్యాక కూడా భక్తులు సన్మార్గంలో నడవాలన్న సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

దీక్షలో ఉన్న మాలధారులు రోజుకు ఒకసారి మాత్రమే మధ్యాహ్నం భిక్ష స్వీకరిస్తారని, అలాంటి స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని వివరించారు. మాలధారులను ఇంటికి ఆహ్వానించి భిక్ష పెట్టడం అంటే సాక్షాత్తూ అయ్యప్ప స్వామి ఇంటికి వచ్చినట్లేనని భక్తుల విశ్వాసమన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అన్నదానం చేయాలని, పేదలకు, భక్తులకు సేవ చేయడం ద్వారా ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుందని చెప్పారు. ఇలాంటి సేవలు చేయడం తనకు అపారమైన సంతృప్తిని కలిగిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు డి. రాజు, చెన్నమ్మ, లింగం స్వామి, వేణు గౌడ్, పి. మదన్ గౌడ్, పి. రాజు, నాగనాథ్, మల్లికార్జున్, దేవేందర్, హరీష్, నీల శంకర్, సురేష్, విజయ్, లక్కీ, ప్రవీణ్ కుమార్, గౌతమ్, సి. రాజు, శిరందాసు నరేందర్, సాయికిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్లో 65 చర్చిల ముస్తాబుకు రూ.19.5 లక్షల మంజూరు






**మైలర్దేవ్పల్లి, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని చర్చిల ముస్తాబు కోసం రూ.19.5 లక్షలు మంజూరు చేసినట్లు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి తెలిపారు. ఈ నిధులు 65 చర్చిలకు వర్తించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత చెక్కును బుధవారం క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ సభ్యులు, రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు ఎస్బీఐ బ్యాంకులో జమ చేశారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఆర్గనైజర్ రగడంపల్లి శ్రావణ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని దరఖాస్తు చేసుకున్న ప్రతి చర్చికి రూ.30 వేల చొప్పున అందజేస్తోందన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని 65 చర్చిలకు రూ.19.5 లక్షల నిధులు మంజూరు చేయించారన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని చర్చిలు డిసెంబర్ 31లోగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య, క్రైస్తవ సంఘాల ప్రతినిధి మలాకీ రత్నం, శ్రీనివాస సేవా సమితి అధ్యక్షులు పెండ్యాల సాయిమల్లిక్, కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ని సన్మానించిన మాజీ మంత్రి హరీష్ రావు



**ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 24(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) పట్టణ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చేతులు మిదిగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కవిత ఇంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ ఘనగాని మాధవి మల్లేష్ గౌడ్, అరుణ ఉపేందర్ రెడ్డి, బూడిద స్వామి, గట్టు శంకర్, మల్లికార్జున్, మహిళ కార్యకర్తలు, యూత్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# దేవుడు అధికారం ఇస్తే పుస్తె, మెట్టెలు స్వర్ణకారుల నుంచే కొనాలి అనే ఫైల్‌పై మొదటి సంతకం చేస్తా ..

**- జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
స్వర్ణకారుల సమస్యలన్నీ నాకు తెలుసు. భవిష్యత్తులో దేవుడు నాకు అధికారం ఇస్తే పుస్తె మట్టెలు స్వర్ణకారుల నుంచే కొనాలి అని ఫైల్‌పై మొదటి సంతకం చేస్తానని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.

జనం బాట పర్యటనలో భాగంగా గత రెండు రోజులుగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ప్రాంతంలో కవిత సుడిగాలి పర్యటన చేశారు. ధ్వంసం అయిపోతున్న కులవృత్తుల వారి సమస్యలను తెలుసుకోవడానికి పట్టణంలోని స్వర్ణకారుల వీధిలో, కుమ్మరి వాడ లో పర్యటించి కుల వృత్తుల వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వర్ణకారుల బజారుకు ఎమ్మెల్సీ రాగానే జిల్లా స్వర్ణకారుల సంఘం పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఘన స్వాగతం పలికారు. వీధిలో ఆమె పర్యటిస్తూ స్వర్ణకారుల షాపులను పరిశీలిస్తూ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఇటికాల దేవేంద్రాచారి షాప్ లోకి వెళ్లి బంగారు, ఇంటికి వస్తువులను ఏ విధంగా తయారు చేస్తారు మీకు వచ్చే ఆదాయం ఏమిటి సమస్యలు ఏమిటి అంటూ 40 నిమిషాలు అక్కడ ఉండి తెలుసుకున్నారు. అనంతరం స్వర్ణకారుల సంఘం లో జిల్లా స్వర్ణక్కర్ల సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలా చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ధ్వంసం అయిపోతున్న

వృత్తిపనిపై ఆధారపడి జీవిస్తున్న వారిని ఆదుకుంటాం అని అన్నారు. స్వర్ణకారులకు, ఆడబిడ్డలకు కూడా బంగారం అంటే చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి ఊళ్లల్లో పెరిగిన వాతావారణం నాకు గుర్తు ఉందన్నారు. ముక్కు పుడక చేయించాలన్న మా నాన్నమ్మ చాలా సెంటిమెంట్ గా స్వర్ణకారులను పిలిచేది. వాళ్లను గౌరవించి, మర్యాద చేసిన తర్వాతే ఆభరణాలు చేయించేది అని గుర్తు చేసుకున్నారు.

స్వర్ణకారులు చాలా సెన్సిటివ్ గా ఉంటారు. ఒక్క మాట అంటే కూడా పడరు. వారి మనసు కూడా నిజంగా బంగారమే నని పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ తర్వాత జయశంకర్ ముందుంటారు. కేసీఆర్, జయశంకర్ సార్ జోడి తెలంగాణ కోసం ఎలా పనిచేసిందో మనకు తెలుసు. తెలంగాణ వచ్చాక బీసీల కోసం పనిచేస్తా అని జయశంకర్ సార్ చెప్పే వారని

అదే విధంగా నన్ను చాలా కష్టపడుతున్నావని మెచ్చుకునే వారని అన్నారు. కేసీఆర్ కూతురువు కనుక నీ కష్టాన్ని ఎవరు గుర్తించరని కూడా చెప్పేవారు. అయిన సరే తెలంగాణ సంస్కృతి కాపాడటం కోసం పనిచేయాలని సూచించే వారు. డబ్బులు పోయినా, ఇంకేదైనా వస్తువు పోయినా సంపాదించుకోవచ్చు. కానీ సంస్కృతి పోతే మాత్రం మళ్లీ సాధించుకోలేమని సార్ నాతో చెప్పేవారు. అందుకే మేము జాగృతి లో ఎప్పుడు కూడా జయశంకర్ సార్ ఫోటోనే పెట్టుకుంటాం కవిత స్పష్టం చేశారు. కానీ తమ్ముడు శ్రీకాంతా చారి తెలంగాణ కోసం అమరులవటం బాధాకరం.

తెలంగాణ జాగృతి గా ఆత్మబలిదానాలు వద్దనే మేము కోరుకునే వాళ్లం. కచ్చితంగా పోరాడి మాత్రమే లక్ష్యాన్ని సాధించాలని భావించే వాళ్లం. కానీ శ్రీకాంతా చారి బలిదానం కారణంగా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడింది.

రాష్ట్రం రావటంలో స్వర్ణకారులదే కీలక పాత్రగా ఉందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బాలా చారి, పట్టణ సంఘ అధ్యక్షులు దేవేంద్రాచారి ఎమ్మెల్సీ కవితకు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో దేవేంద్ర చారి ఎమ్మెల్సీ కవితను ఘనంగా సన్మానించారు. కవిత జాగృతి సభ్యులు, జిల్లా స్వర్ణకార సంఘ ప్రచార కార్యదర్శి తంగిళ్ళపల్లి శ్రీకాంతాచారినీ, కొండపర్తి బాలా చారి, వెల్దుర్తి సాయినాథు, దేవేంద్ర చారిని తదితరులను సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా స్వర్ణక్కర్ల సంఘ అధ్యక్షులు కొండపర్తి బాలా చారి, పట్టణ సంఘ అధ్యక్షులు దేవేంద్రాచారి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెల్దుర్తి రఘునాథ్, స్వర్ణకారుల సంఘ జిల్లా గౌరవ సలహాదారులు సొల్లేటి గోవర్ధన చారి, ఆల్ ఇండియా స్వర్ణకారుల సంఘ నెంబర్ శ్రీకాంత్ లు లు ప్రసంగించగా, జిల్లా స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి గిరిధరాచారి, రాజేష్ చారి, పట్టణ స్వర్ణకారుల సంఘ ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాసచారి, సంఘ నాయకులు పాల్గొన్నారు. బంగారం, వెండి తో సూక్ష్మమైన వస్తువులను తయారు చేసి పలువురు ప్రముఖులచే అవార్డులను పొందిన స్వర్ణకారుడు చోల్లేటి శ్రీనివాస్ చారి తయారు చేసిన వస్తువులను చూసిన ఎమ్మెల్సీ కవిత ప్రశంసించి అభినందించారు. శ్రీనివాసచారి మరెన్నో అద్భుతాలు సృష్టించి అవార్డులను పొందాలని ఆకాంక్షించారు.

# విబీ జీ రామ్ జీ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి

**మోత్కూరు, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, గ్రామీణ పేదలకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఆయన మోత్కూరులో సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన గ్రామాలలో వలసలు నివారించి, స్థానికంగా పనులు కల్పించాలని వామపక్షాలు చేసిన అనేక పోరాటాల ఫలితంగా 2005 లో యూపిఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల మద్దతుతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం తెచ్చారని పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ పేదలకు ఏడాదికి 100 రోజుల పనికల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక క్రమేణా ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ, నిధులన్నీ గణనియంగా తగ్గించడంతో పాటు ఈ చట్టం ద్వారా ఉపాధి పొందుతున్న గ్రామీణ కూలీల సంఖ్యను కూడా




తగ్గించుకుంటూ వస్తుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఎస్సి, ఎస్టీ,బీసీ వర్గాలకు చెందిన నిరుపేద కూలీలకు ఉపాధి కల్పిస్తున్న ఈ చట్టాన్ని కేంద్రం నీరుగార్చడం సరికాదన్నారు. , ప్రస్తుతం ఉన్న చట్టంలో కేంద్రం 90 శాతం రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని, కానీ ప్రస్తుత బిల్లులో కేంద్రం నిధులను 60 శాతానికి కుదించి,40 శాతం నిధులు రాష్ట్రలే భరించాలని పేర్కొనడం దారుణమన్నారు. ఇప్పటికే నిధుల లేక అల్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు బారాలు మోపుతూ చట్టాన్ని నీరుకార్చే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును తొలగించి వికసిత భారత్ – గ్యారేంటి ఫర్ రోజ్ గారీ అండ్ అజీవక మిషన్ గ్రామీణ్ 2025 ( విబీ – జీ రామ్ జీ ) గా మార్చి బిల్లును పార్లమెంట్ లో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సంప్రదాయలను తుంగలో తొక్కి, ప్రతిపక్షాలు మాట్లాడే సమయం ఇవ్వకుండా బిల్లు అమోదించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. గాంధీ పేరును భరించలేని శక్తులే ఆయన ఆలోచనలతో రూపుదిద్దుకున్న గ్రామీణ పేదల ఉపాధి హక్కును హరించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.

ఉపాధి హామీ, చట్టాన్ని నీరు గారుస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ప్రజా సంఘాలు, ప్రజా స్వామ్య వాదులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పాయ్ 100 సం.ల వార్షికోత్సవం

**కోరుట్ల, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ వారి ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బీహార్ వాజ్పేయి 100 సంవత్సరాల వార్షికోత్సవంలో భాగంగా కోరుట్ల పట్టణం రాంనగర్ ఏరియాలోని అటల్ జి విగ్రహాన్ని శుద్ధిచేసి పూలమాల వేసి నివాళులర్పించిన బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి ఒక కవి రచయిత రాజనీతి కలిగిన నాయకుడు భారతదేశపు నాయకులలో గొప్పవారు అని మధ్యతరగతి కుటుంబంలో పుట్టి స్వాతంత్రోద్య మంలో పాల్గొని ఆర్.ఎస్.ఎస్.లో చేరి బిజెపిని స్థాపించి మూడుసార్లు ప్రధానిగా పనిచేసి దేశ అభివృద్ధికి విదేశీ విధానాలకు కృషి చేశారు.

కాబట్టి ఆయనకు భారతరత్న పురస్కారం లభించింది అని



ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని మాట్లాడారు.

ఇట్టి కార్యక్రమంలో అటల్ జి వార్షికోత్సవాల కన్వీనర్ తిరుమల వాసు జిల్లా కార్యదర్శికస్తూరి లక్ష్మీనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్ ఎర్ర రాజేందర్ జిల్లా నాయకులు సుధా వేణి మహేష్, ఇందూరి సత్యం,జక్కుల జగదీశ్వర్,గిన్నెల శ్రీకాంత్, పోతుగంటి శ్రీనివాస్,చిరుమల్ల ధనుంజయ్, గిన్నెల అశోక్ మైదం సత్యనారాయణ ఉరుమాండ్ల చరణ్ మ్యాకాల గణేష్ ముల్క అంజన్న, గోపాల్, రాధారపు సత్యనారాయణ వాళ్ళోజి నగేష్ రాజేందర్ చిట్యాల పీసరి అనిల్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కళల సాయి చందు ధమ్మా సంతోష్ ప్రేమ్ సాగర్ కోరుట్ల పట్టణ బిజెపి బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ లారీకి మంటలు..

**డ్రైవర్ అప్రమత్తం . తప్పిన ప్రాణాపాయం**

**మోత్కూరు, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలం అనాజిపురంబిబుజిలాపురం గ్రామాల మధ్య మోత్కూరుబినార్కట్ పల్లి రహదారిపై అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో టిప్పర్ లారీ దగ్ధమైంది. టి .ఎస్.12 యు.బి. 9339 నంబర్‌తో గల ఉన్న ఈ వాహనం మంగళవారం రాత్రి ఆకస్మికంగా మంటల్లో చిక్కుకుంది. మంటలు చెలరేగుతున్న సమయంలో డ్రైవర్ అప్రమత్తంతో వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.. సమాచారం అందుకున్న వెంటనే మోత్కూరు ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ టిప్పర్ రాపోలు రాజు పేరుపై రిజిస్టర్‌గా ఉన్నట్లు వారు గుర్తించారు. రాత్రి సమయంలో వాహనం ఇంజిన్ భాగంలో అకస్మాత్తుగా మంటలు అంటుకోవడంతో టిప్పర్ మొత్తం మంటల్లో చిక్కుకుందని డ్రైవర్ తెలిపినట్లు ఫైర్ సిబ్బంది వివరించారు. స్థానికుల సమాచారం మేరకు గొలుసుల దుర్గయ్య ఈ వాహనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనలో సుమారు రూ.5 లక్షల వరకూ నష్టం జరిగి ఉంటుందని అగ్నిమాపక సిబ్బంది అంచనా వేశారు.

ప్రమాదానికి కారణాలు పూర్తిగా తెలియరాలేకపోయినా యాంత్రిక లోపమే కారణమై ఉంటుందని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనతో డ్రైవర్ అప్రమతంతో కావడంతో



డ్రైవర్ గాని ఇతరులకు ఏ ఒక్కరికి ప్రాణహాని జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.






# డోన్ బోస్కో హై స్కూల్‌లో క్రిస్మస్ సంబరాలు

**రామన్నపేట, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని డోన్ బోస్కో హై స్కూల్ లో బుధవారం క్రిస్మస్ సంబరాలు కరస్పాండెంట్ పిజివి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవరెండ్ ఫాదర్ ప్రకాష్ గుప్తా ,పాస్టర్ కే అబ్రహం కుమార్ ,పాస్టర్ కె ఎస్ పాల్ హాజరయ్యి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. విద్యార్థులు ఏంజెల్, శాంతా క్లాజ్ వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఏడి పి జనార్ధన్ రావు, స్కూల్ టీచర్స్ అనిల్ కుమార్, నవీన్ కుమార్, సయ్యద్ ఖదీర్ ,హీన, విజయలక్ష్మి, హిరన్మయి, మత్స్యగిరి, సుజాత, శ్రీకాంత్ ,జోజప్ప, సునీత, వెంకట్ కాంబ్లే, మహాలక్ష్మి, సుమ ,జువేరియా, మాధవి, విజయ్ కుమార్, శ్రీలత, అశ్విని ,రేష్మ , వెంకన్న, లింగస్వామి, శ్రీరామ్, నర్సయ్య,లక్ష్మి , సబిత , అండాలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు చేతులు మీదుగా
# ఎర్ర సోమిరెడ్డికి సన్మానం

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 24(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి నూతన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి ని మాజీ



మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి లు ఘనంగా సన్మానించారు.

## అయ్యప్ప స్వామి సన్నిదాన నిర్మాణం కొరకు 20,000/- రూపాయలు ఆర్థిక సహాయం

**మోత్కూరు, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
మండలంలోని పొడిచేడు గ్రామంలో అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో చేపట్టనున్న సన్నిదాన నిర్మాణం కొరకు బుధవారం నాడు తెలంగాణ మలిదశ తెలంగాణ తొలి అమరుడు బడుగు, బలహీన, బహుజన ముద్దుబిడ్డ దివంగత కాసోజు శ్రీకాంతాచారి



జ్ఞాపకార్థం పేరిట కాసోజు శంకరమ్మ బిబివెంకటాచారి 20.000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా అయ్యప్ప సన్ని దాన నిర్మాణం వద్ద అయ్యప్ప కు 21 కొబ్బరికాయ కొట్టారు. అనంతరం అయ్యప్ప స్వాములు (భక్తులకు) అరటి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంతాచారి సోదరుడు రవి , శ్రావణి, కుమార్తె కార్తీక పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వం పెంచుకోవాలి

**మోత్కూరు, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
విద్యార్థులు నాయకత్వ లక్షణాలతో పాటు వస్తువుల కొనుగోలు సేవలపై ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య కోరారు బుధవారం నాడు జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాల సందర్భంగా స్థానిక కస్తూర్బా బాలికల కళాశాలలో ఏర్పాటుచేసిన వినియోగదారుల అవగాహన చైతన్య సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు విద్యార్థులు ఏదైనా వస్తువు కొనేముందు క్షుణ్ణంగా తెలుసుకొని




వస్తువుపై ముద్రించిన సమాచారాన్ని చదివిన తర్వాతనే మోసాల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. వస్తు సేవల విషయంలో చిన్న నష్టం జరిగిన కన్స్యూమర్ కోర్టులో నష్టపరిహారం కోరే అవకాశం ఉందని తెలిపారు ఈ అవగాహన సదస్సులో కస్తూరిబా కళాశాల స్పెషల్ ఆఫీసర్ సి.హెచ్. యాదమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది చింతల రేఖ, కే.వసుంధర పి అనిత, జి.జ్యోతి, డ ఉమ తదితరులు పాల్గొన్నారు.








# చేనేత రుణమాఫీ చేయకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం..



**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**భూదాన్ పోచంపల్లి డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** చేనేత రుణమాఫీ చేయకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి లోని చేనేత కార్మికుల గృహాలను సందర్శించి కార్మికుల జీవన స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా శిబిరాన్ని ఆమె సందర్శించారు . చేనేత నాయకులు కార్మికులు చేనేత సమస్యలు, చేనేత రుణమాఫీ, త్రిఫ్ట్ స్కీమ్, నేత బజార్, కార్మికులకు ఉపాధి, మార్కెటింగ్, విషయాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాలు చేయాలని అన్నారు. పద్మశాలీలు ఆత్మహత్యలు చేసుకోవద్దని, సమస్యల పరిష్కారం కోసం పద్మశాలీలు పొలిటికల్‌గా ఎదగాలని సూచించారు. పద్మశాలీల సంఖ్య అన్ని పార్టీల్లో ఎక్కువ ఉన్నప్పుడే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందని అన్నారు. ఏ పార్టీలో ఉన్నా సరే వాయిస్ గట్టిగా వినిపించే పరిస్థితి ఉండాలని అన్నారు . గతంలో 1200 కోట్ల బడ్జెట్ పెడితే ఇటీవల బడ్జెట్లో రూపాయి కేటాయించలేదని విమర్శించారు. సమస్యలపై అడిగే వాళ్ళు లేరని పొలిటికల్ గా మన రిప్రజెంటేషన్ ఉండాల్సిందేనని అన్నారు. చేనేత సమస్యలపై కాంగ్రెస్ పార్టీకి అవగాహన లేదని, రైతులను మోసం చేసినట్టే చేనేత కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించారు. మగ్గలను బతికిస్తున్న వారిని చేనేత కార్మికులు కాదు కళాకారులు అని అన్నారు. యారన్ సబ్సిడీని పునరుద్ధరించాలని, త్రిఫ్ట్ స్కీంను యధావిధిగా అమలు చేయాలని, టేస్కో ద్వారా షాపులను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని, డిమాండ్ చేశారు. రైతులు చేనేత కార్మికులు పేదల వద్ద కోత విధించి ఈ ప్రభుత్వం ఏం మిగిల్చు కుంటుందని ప్రశ్నించారు. మేము ఒత్తిడి చేస్తే చేనేత రుణమాఫీకి 33 కోట్లు రిలీజ్ చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటన చేసింది కానీ ఒక్క చేనేత కార్మికుడు కూడా రుణమాఫీ కాలేదని విమర్శించారు.రాష్ట్ర జనాభాలో ముదిరాజులు పద్మశాలీలు ఎక్కువగా ఉన్నారని, పార్టీలు ఎందుకు భయ పడతాలేవని ఏ పార్టీలో ఉన్నా సరే పద్మశాలి నిలబెట్టుకుని గెలిపించుకోవాలని అన్నారు. కమ్యూనిటీలో ఐక్యత లేకపోవడంతోనే ప్రభుత్వాలు భయపడడం లేదని అన్నారు. చేనేత సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడైనా మీ సోదరిగా వచ్చి పోరాటం చేస్తా అని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో గతంలో కన్నా తక్కువగా బీసీ రిజర్వేషన్ ఇచ్చారని, అప్పుడు బీసీలు కనీసం ఎక్కడ కూడా ఎన్నికలను బహిష్కరించలేదని ప్రశ్నించారు.



టేస్కోలో చేనేత చీరలు కొనడానికి వెళ్తే అక్కడ ఆంధ్ర సరుకే ఎక్కువగా ఉందని గతంలో ఉన్న టెస్కోలను మూసేశారని, ముంబై ఢిల్లీ బెంగళూరు లో కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, ఉపాధ్యక్షుడు భారత భూషన్, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరి శంకర్, నాయకులు ఏలే బిక్షపతి, కర్నాటి పురుషోత్తం, సీత సత్య నారాయణ, చింతకింది కిరణ్,రుద్ర సూర్యప్రకాష్, కటకం శ్యాంసుందర్, జోగు శ్రీనివాస్, కొంక లక్ష్మీనారాయణ, కూరపాటి బాబు, బల్ల దుర్వాసులు, ఏలే శ్రీను, దోర్నాల కరుణాకర్, ముసునూరి యాదగిరి, సీత శ్రవణ్, సిద్దుల ప్రభాకర్, పొట్ట బత్తిని వేణు కుమార్, మిరియాల కృష్ణమూర్తి , గుండు బాల నరసింహ, కూరపాటి భాస్కర్, గుండు రాజేశ్వరి, గుర్రం హేమలత , తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సామేల్

**మోత్కూరు, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ బుధవారం నాడు హైదారాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## మాటూరు సర్పంచ్‌గా జన్నె సిద్దులు ప్రమాణ స్వీకారం

**మోటకొండూరు,డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మాటూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా జన్నె సిద్దులు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈనెల 22న ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలతో బుధవారం జరిగింది. అనంతరం




ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు. సర్పంచ్ సిద్దులు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్త అని తెలిపారు.

# పవన్ కళ్యాణ్ చిత్రపటానికి జన సైనికుల పాలాభిషేకం

**కోరుట్ల, డిసెంబర్ 24:( వార్తా వేదిక సూర్య):** కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో భక్తులు ఆంజనేయ స్వాముల సౌకర్యార్థం 96 గదులు, 2000 మంది స్వాముల దీక్ష విరమణ మండపం కొరకు టి.టి.డి నుండి రూ.35 కోట్ల 19 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించిన జనసేన





పార్టీ అధినేత, అభినవ కృష్ణ దేవరాయ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కు తెలంగాణ ప్రజల అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కోరుట్ల నియోజకవర్గ పి వో సి వోడ్నాల రామారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కి ఇష్టమైన దేవుడు కొండగట్టు అంజన్నకు ఇంతటి గొప్ప అభివృద్ధి కార్యాన్ని అతి తక్కువ సమయంలో విజయవంతం చేయించడం సంతోషకరం అని అటువంటి ఎన్నో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కేవలం ఒక గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ కే సాధ్యం అని కొనియాడారు. సనాతన ధర్మ పరిరక్షణ సమితి నుండి ప్రకాష్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలను పరిరక్షించడానికి జన్మెత్తిన కలియుగ అభినవ కృష్ణ దేవరాయలు అని కొనియాడారు, ఈ సందర్భంగా వారు ఒక సందేశాన్ని ప్రభుత్వానికి తెలియజేశారు. దేశంలో ఏ ప్రభుత్వ ఆధీనంలో లేనటువంటి చర్చిలు, మసీదులు వలె హిందూ దేవాలయాలను కూడ దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి విముక్తి కల్పించాలని గళమెత్తారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నుండి నూతనంగా ఎన్నికైన ఈశ్వర్ నగర్ ఉప సర్పంచ్ బాసవేణి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అందరి తరపున మరోమారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇంక నూతనంగా తెలంగాణ నుండి ఎన్నికైన గ్రామ పంచాయతీ అభ్యర్థులను పవన్ కళ్యాణ్ ని కలిసే అవకాశం ఇవ్వాలని గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే విధి విధానాలు తెలుపాలని కోరారు. గుమ్లాపూర్ వార్డు మెంబర్ సురేష్, మాచపూర్ వార్డు మెంబర్ అరవింద్, జనసైనికులు సాయికృష్ణ,విజయ్,సురేష్, శశి,కరుణాకర్,సంపత్,రంజిత్,ప్రశాంత్,అనిల్,అభినవ్,కళ్యాణ్,కిషోర్,సంజీవ్,గణేష్, భీమరాజ్,రిశ్వంత్,రాకేష్,రాజేశ్ అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భాజపా ఆధ్వర్యంలో దీపోత్సవం...

**మోత్కూరు, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతోత్సవాల సందర్భంగా స్మృత్యర్థంగా బాజపా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు వాజపేయి చిత్ర



పటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఆయన చిత్రపటం వద్ద “దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి, కొణతంశశికళ, లలిత, బీముడి అనసూర్య, మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, భువనగిరి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, కొణతం నాగార్జునరెడ్డి, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, కాంబోజు మహేందర్, సజ్జనం మనోహర్, భీముడి తిరుమలరెడ్డి, వారాల ప్రసాద్ ,నల్లపోగుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## మోటకొండూరు ఏ ఎస్సై మల్లేష్‌కి ఎస్సైగా పదోన్నతి

**శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై అశోక్, పోలీసు సిబ్బంది, మండల ప్రజలు, అధికారులు,ప్రజా ప్రతినిధులు**

**స్వగ్రామం రంగారెడ్డి జిల్లా మంచాల**

**మండలంలో 2 సంవత్సరాలు గా విధుల నిర్వహణ**

**మోటకొండూరు, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** మోటకొండూరు పోలీస్ స్టేషన్ లో సుమారు రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఏ ఎస్సై అప్పల మల్లేష్ కు ఎస్సైగా పదోన్నతి లభించింది. వారి స్వగ్రామం రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రం ఆయన వెనకబడిన కుటుంబంలో జన్మించి 1990 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయ్యి అంచలంచెలుగా ఎదిగి ఎస్సైగా పదోన్నతి సాధించారు. ఈ సంధర్భంగా మోటకొండురు స్థానిక ఎస్సై అశోక్ ,పోలీస్ సిబ్బంది,మండల ప్రజలు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైగా పదోన్నతి పొందిన మల్లేష్ త్వరలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎస్సైగా బాధ్యతలు చేపట్టబోతున్నారు.

# గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా..

**గ్రామంలో యువతకు విద్యా ఉపాధి కల్పనకు కృషి చేస్తా**

**గ్రామంలో డ్రగ్స్ అమ్మిన వారిని పట్టిస్తే 20,000 బహుమతి ప్రకటించిన**

**చిన్న తూప్రా గ్రామ సర్పంచ్ గోల్లూరి రాజు**




**మహేశ్వరం, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం చిన్న తూప్రా గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని చిన్న తూప్రా గ్రామ సర్పంచ్ గోల్లూరి రాజు అన్నారు. ఈ సందర్భంగా చిన్న తూప్రా నూతన సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో ఎక్కడైనా డ్రగ్స్ అమ్మిన

సేవించిన వారిని పట్టిస్తే 20వేల రూపాయలు బహుమతిగా ఇస్తానని సర్పంచ్ రాజు, ప్రకటించారు.

గ్రామంలో మద్యం సేవించిన వారిని పట్టించిన పదివేల రూపాయలు బహుమతి ప్రకటించారు. గ్రామంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో 24 గంటలు పాటు ప్రజలకు అవసరానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. యువత కోసం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామని అన్నారు.

గ్రామంలో డ్రైనేజ్, సిసి రోడ్లు, లైట్లు, వాటర్, విద్యుత్ సమస్యలు ఏమున్నా వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలు ఏ సమస్యతో నా వద్దకు వచ్చిన వెంటనే పరిష్కారం చేసి చూపిస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సహకారాన్ని అందిస్తానని అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని అన్నారు. గ్రామంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి చేయడమైన లక్ష్యం అని సర్పంచ్ రాజు అన్నారు.

## వినియోగదారులను కాపాడేందుకే జాతీయ వినియోగదారులు దినోత్సవం...

**మోత్కూరు, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** నాణ్యమైన ఆహార కల్తీ సరుకులలో అమ్మకాలపై, ఆన్ లైన్ మోసాలను దేశంలో వినియోగదారుల ప్రయోజనాలకు కాపాడే లక్ష్యంతోనే జాతీయ వినియోదారుల దినోత్సవాన్ని జరుపుకుంటారని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుమిడెల్లి పరశురాములు అన్నారు. బుధవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యాపారస్తులు నుంచి వినియోదారులను మోసం చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.






## ఆత్మకూరు మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులుగా కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఎన్నిక

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం ఆత్మకూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా మండలంలోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సమావేశమై ఫోరమ్ అధ్యక్షులుగా సర్వపల్లి సర్పంచ్ ఉపేందర్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాను సారం పనిచేస్తూ రాబోయే కాలంలో సర్పంచ్ ల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ద సాని సిద్దులు,సర్పంచ్ లు కట్టేకోల సుశీల హన్మంత్ గౌడ్,తండా మంజుల నర్సింహా, బండ శ్రీను, చిన్నం బీరప్ప, దయ్యల మాధవి శ్రీను, నాగుల సత్యనారాయణ, సారగండ్ల చలమయ్య, ఆంబోజు ధనమ్మ శంకరయ్య, సోలిపురం యల్లా రెడ్డి, పన్నాల వనజ సత్తి రెడ్డి, ఇంద్రల అంజయ్య, కోసన లక్ష్మమ్మ కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ సాధన స్కూల్

## విద్యార్థికి ప్రథమ స్థానం

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి జిల్లా లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలిగొండలో నిర్వహించిన 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో సైన్స్ ఫెయిర్ లో ఏడు అంశాలలో ఒకటైన గణిత నమూనా అంశానికి ప్రథమ బహుమతి వచ్చి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైందని ఈ ప్రథమ బహుమతిని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ,




జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, ఏడీ ప్రశాంత్ రెడ్డిల చేతులమీదుగా అందు కున్నారు అని పాఠశాల కరస్పాండెంట్ జిట్టా ధనాపరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు జిట్ట సంగీతలు తెలిపారు. ప్రథమ బహుమతికి ఎంపికైన ప్రయోగం నో యువర్ హైట్ ( మీ ఎత్తు తెలుసుకో) దీనిని ప్రదర్శించిన విద్యార్థి ఏ శశాంక్ రెడ్డి 9వ తరగతి గైడ్ టీచర్ ఎం వెంకటరెడ్డి. గణిత ఉపాధ్యాయుడు వీరి ఇద్దరిని పాఠశాల యాజమాన్యం శాలువాలతో సత్కరించారు తోటి ఉపాధ్యాయులు రవి, స్వప్న, భవానీ, సల్మా తదితరులు అభినందించారు.

## పాటిమాట్ల సర్పంచ్ రమావిజయ్ రెడ్డిలకు ఆత్మీయ సన్మానం చేసిన బాల్య స్నేహితులు

**మోత్కూరు, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన బండ రమా 1987బి88 పదవ తరగతిలో తమతో కలిసి చదువుకున్నారని...ఇటీవల పాటిమాట్ల గ్రామానికి సర్పం చ్‌గా రెండో సారి సర్పంచ్‌గా ఎన్నిక కావడం పట్ల. ఆ బ్యాచ్, బాల్య స్నేహితులు



బండ బిబిరమవిజయ్ రెడ్డి లను బుధవారం నాడు ఆమె నివాసంలో శాలువా,, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 1987బి88 టెన్త్ బ్యాచ్ కు చెందిన బాల్య స్నేహితులు మహ్మద్ రఫీ, లింగంపల్లి రఘువర్ధన్ రావు, పుల్కరపు మల్లేశం, పురుగుల సమ్మయ్య, బుశిగంపల యాదగిరి మేడిగా రవి, మల్లేశం, వెంకట్ రెడ్డి,చేకూరి వెంకన్న దోర్నం వెంకన్న ,మధు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధియే నా ధ్యేయం..

**- నూతన సర్పంచ్ ఇరిగి రాణి వెంకటయ్య**

**నాంపల్లి, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం తిరుమలగిరి గ్రామం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని, యువత సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నూతన సర్పంచ్ ఇరిగి రాణి వెంకటయ్య స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన అనంతరం ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు.యువతకు పెద్దపీట గ్రామంలోని యువతను అభివృద్ధి పనుల్లో భాగస్వాములను చేస్తానని, వారి ఉపాధి అవకాశాల కోసం మరియు క్రీడల ప్రోత్సాహం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పన డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు మరియు గ్రామ పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.
అందుబాటులో ఉంటా గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, కులమతాలకు అతీతంగా అందరి సహకారంతో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని వెల్లడించారు. యువత శక్తితోనే గ్రామం బాగుపడుతుంది. మన ఊరి అభివృద్ధి కోసం యువత ఇచ్చే ప్రతి సలహాను పరిగణనలోకి తీసుకుంటాను. నన్ను నమ్మి ఓటు వేసిన ప్రతి



ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అని రాణి వెంకటయ్య పేర్కొన్నారు.



### తెర్యాల గ్రామ సర్పంచ్ మంత్రి లత స్వామికి

## మంత్రి అడ్లూరి సన్మానం

**మోటకొండూరు, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో జరిగిన నూతన సర్పంచ్ మంత్రి లత స్వామి గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ,దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , మహిళా కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, తెర్యాల సర్పంచ్ మంత్రి లత స్వామికి గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు .



## బిఆర్ఎస్ పార్టీ సర్పంచులను సన్మానించిన మాజీ మంత్రి హరీష్‌రావు

**పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు**

**గెలిపించిన ప్రజలకు సేవ చేయాలి**

**- మాజీ మంత్రి హరీష్ రావు**

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ తరుపున గెలుపొందిన బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు నీ మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా అత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలల్లో సర్పంచ్‌గా గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేయాలని సర్పంచులను కోరారు . మీ గ్రామ ప్రజలకు సేవ చేసుకొనే అవకాశం కల్పించిన ప్రజలకు ఎల్లప్పుడూ మీరు అండగా ఉండాలని సర్పంచులను కోరారు . నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న సర్పంచులకు శుభాకాంక్షలు తెలుపుతూ మీ అందరికి కేసీఆర్ ఆశీస్సులు ఎల్లప్పుడూ వుంటాయని అన్నారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, సర్పంచులు బీసు ధనలక్ష్మీ చందర్ గౌడ్,



ఎర్ర సోమిరెడ్డి, యతీశ్వర్ గౌడ్, గడ్డం ముత్తమ్మ , సర్పంచులు , మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత ఇంద్రారెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బి ఆర్ ఎస్ మండల మాజీ అధ్యక్షులు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ , బి ఆర్ ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి , మాజీ సర్పంచులు , మాజీ ఎంపీటీసీ సభ్యులు , బి ఆర్ ఎస్ జిల్లా , మండల నాయకులు , బి ఆర్ ఎస్ యువజన , బి ఆర్ ఎస్ మహిళా , బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# గాంధీజీ స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్**

**ట్రస్మ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**నాంపల్లి, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం గాంధీజీ స్కూల్‌లో క్రిస్మస్ పండుగ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. శాంటా క్లాస్ సందడి పాఠశాల ఆవరణలో శాంటా క్లాస్ వేషధారణలో ఉన్న విద్యార్థులు అందరినీ అలరించారు. చిన్న పిల్లలకు చాక్లెట్లు, బహుమతులు పంచుతూ సందడి చేశారు.
సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి, క్రిస్మస్ గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. ముఖ్యంగా "ఏంజెల్స్" (దేవకన్యలు) వేషధారణలో ఉన్న విద్యార్థినులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మత సామరస్యానికి క్రిస్మస్ ఒక ప్రతీక అని, ప్రేమ మరియు శాంతిని ప్రపంచవ్యాప్తంగా పంచాలనే క్రీస్తు సందేశాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. చిన్నతనం నుంచే ఇటువంటి



వేడుకల ద్వారా పిల్లల్లో ఐక్యత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గాంధీ విద్య సంస్థల డైరెక్టర్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




### అవార్డు పొందడం

## నా అదృష్టం

**- అవార్డు గ్రహిత కౌటికే విఠల్**

**హైదరాబాద్,డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
హైబిజ్ టివి బుధవారం నిర్వహించిన బిజినెస్ ఎక్సలెన్స్-2025 అవార్డ్ మూడవ ఎడిషన్ లో కౌటికే విట్టల్ కు ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది అవార్డు కౌటికే విట్టల్ కు జీవిత బీమా రంగంలో అసాధారణమైన సేవలందించినందుకుగాను అవార్డు ఆయనకు దక్కింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ అవార్డును మిస్ యూనివర్స్ తెలంగాణ కేశ్వి చావుడా మరియు ఏవీపీ చక్రవర్తి చేతుల మీదుగా కౌటికెవిటల్‌కు అందజేయడం జరిగింది. అవార్డు గ్రహీత కౌటికెవిటల్ మాట్లాడుతూ నేను నాలుగు దశాబ్దాలుగా భారతీయ జీవిత బీమా సంస్థలు చేసిన సేవలకు ఈ విశేషమైన గుర్తింపు లభించిందని ఆయన తెలిపారు.
నేను కస్టమర్లతో పాలసీలు చేయించడమే కాకుండా వారి కష్టసుఖాలలో కూడా పాలుపంచుకుంటానని ఆయన తెలిపారు. నాకు ఈ అవార్డు దక్కడం నా వ్యక్తిగత విజయం కాదు, నా పాలసీ దారులు మరియు నా ఏజెంట్ల కృషి ఫలితమే ఈ అవార్డు దక్కింది అని కౌటికె విటల్ తెలిపారు.నేను పాలసీదారుల కుటుంబ భద్రతకు నేను ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

## గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలి

**-మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా నూతనంగా ఎన్నికైన ఆత్మకూర్ మండలం రహీంఖాన్పేట సర్పంచ్ సుదగాని కళావతి లింగయ్య గౌడ్



ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌ని హైదరాబాద్లోని తన కార్యాలయంలో కలిశారు. సర్పంచ్ను శాలువాలతో సన్మానిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సర్పంచ్, పాలకవర్గం కృషి చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని అన్నారు.

## సేవారత్న అవార్డు అందుకున్న కనకబోయిన నాగరాజు ముదిరాజు

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):**
రవీంద్ర భారతిలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగ తెలంగాణ సాంస్కృతిక శాఖ సారది చైర్మెన్ "వెన్నెల గద్దర్ మరియు తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్



చైర్మన్ ముత్తినేని "వీరయ్య వర్మ, హాజరయ్యారు వికలాంగులకు వృద్ధులకు వివిధ రంగాల వారికి చేస్తున్న సేవలను గుర్తించి కనక బోయిన నాగరాజు ముదిరాజ్‌ని సేవారత్న అవార్డుతో సత్కరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ, రాష్ట్ర కార్యదర్శి మెరుగు శివ క్రిష్ణ కి, సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కాసం కిష్టయ్య , మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండ జగన్, ఎన్ పీ డి వో అధ్యక్షులు నల్గొండ శ్రీను , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గొల్ల నాగరాజు , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరేష్, యాదాద్రి జిల్లా నాయకులు మీసాల శోభ సుధాకర్ , గౌని యాదగిరి , మహిళా నాయకురాలు గోధ యశోద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని...

# నన్ను ఎవరో ఆపరేట్ చేసే సీన్ లేదు..!

- 2029లో ఎన్నికలు వస్తాయని భావిస్తున్నా. అప్పుడు బరిలో ఉంటాం.
- బీఆర్ఎస్ నుంచి నన్ను ఎందుకు సస్పెండ్ చేశారో కారణం చెప్పలేదు.
- బీఆర్ఎస్‌లో జరిగిన తప్పులకు ఆ పార్టీలో ఉన్నప్పుడు నేను కూడా భాగస్వామినే.



**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** నేను తెలంగాణ ప్రజల బాణాన్ని నన్ను ఎవరూ ఆపరేట్ చేసే సీన్ లేదు. 2029 లో ఎన్నికలు వస్తాయని భావిస్తున్నా అప్పుడు బరిలో ఉంటాం తేల్చుకుంటాం అని ఎమ్మెల్సీ, జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. జనం బాట పర్యటనలో భాగంగా మంగళవారం బుధవారం రెండు రోజులపాటు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఆలేరు ప్రాంతంలో సుడిగాలి పర్యటన జరిపిన ఆమె బుధవారం ఉదయం ప్రైవేటు హోటల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో జరిగిన తప్పులకు ఆ పార్టీలో ఉన్నప్పుడు నేను కూడా భాగస్వామి నేనని స్పష్టం చేశారు. తనను నిజామాబాద్ వరకే పరిమితం చేసినప్పటికీ ప్రజలకు క్షమాపణ చెప్తున్నాను అన్నారు

ట్రిపుల్ ఆర్ ప్రాజెక్ట్‌లో పెద్దల భూముల కోసం పేదల భూములను బలి పెడుతున్నారు అని కవిత ఆరోపించారు.నాయకుల అవినీతి కోసం ఇష్టానుసారం ఆలైన్ మెంట్లు మార్చుతున్నారు.లి

దీనిపై ఆన్ లైన్ మూమెంట్ తీసుకొస్తాం. జనవరి 5 న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తాం అని ప్రకటించారు.

బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా చుక్క నీరు కూడా రాలేదు. ఓట్ల కోసం కాకుండా జనం సమస్యలపైనే జాగృతి పోరాటం చేస్తుంది. 19 ఏళ్లుగా జాగృతి పేరుతో నేను ప్రజల్లోనే ఉన్నా. ప్రజలకు నేను కొత్త కాదు. బీఆర్ఎస్‌తో విభేధాల కారణంగా పెట్టిన సంస్థ కాదు. ఉద్యమకాలం నుంచి మన భాష, యాస మీద పోరాటం చేశాం.

బతుకమ్మ, బోనాలు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా చేసుకునేలా కృషి చేశాం.

మేము ఓట్ల కోసం రాలేదు. పల్లెల్లో ఓట్లు ఉంటే పట్నంలో జనం బాట చేశాం. ఓట్లప్పుడు మాత్రమే నాయకులు ప్రజల్లోకి వచ్చే సంస్కృతి మారాలి. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన నోటీసులు ఊహాజనితమే. దానిపై నేను మాట్లాడలేను.

నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. నన్ను ఎవరో ఆపరేట్ చేసే సీన్ లేదు.

బీఆర్ఎస్ లో ఎప్పుడు నేను కీలకంగా లేను. టీచర్‌ను కూడా ట్రాన్ ఫర్ చేయించుకోలేకపోయాను. నేను పొజిషన్‌లో ఉన్న ఐదేళ్లు కూడా నిజామాబాద్ కే పరిమితమయ్యాను.

బీఆర్ఎస్ సమయంలోనే ఇక్కడి రైతులకు బేడీలు వేశారని తెలిసింది. అప్పుడు నేను బీఆర్ఎస్‌లో ఉన్నాను కాబట్టి ఆ పాపంలో నాకు భాగం ఉన్నట్లే. ఐతే ఓ మంత్రి వాహనాన్ని అడ్డుకున్నందుకు రైతులకు పట్టుబట్టి బేడీలు వేయించారని చెబుతున్నారు. ఏదీ ఏమైనా ప్రజలకు అన్యాయం జరిగింది. అందుకు క్షమాపణలు చెబుతున్నా. ఐతే ఇప్పుడు ప్రజలు నా మాట నమ్మకపోవచ్చు. కానీ నా ప్రవర్తనను బట్టి తెలుస్తుంది. కానీ దానికి కొంచెం సమయం పట్టవచ్చు.

బీఆర్ఎస్ నుంచి నన్ను ఎందుకు సస్పెండ్ చేశారో నాకు కూడా కారణం తెలియటం లేదు.

ఉరి వేసే వ్యక్తి కి కూడా కారణం చెబుతారు. కానీ నన్ను మాత్రం ఏమీ అడగకుండానే సస్పెండ్ చేశారు. నా ఆత్మగౌరవం విషయంలో ఎట్టి పరిస్థితుల్లో కాంప్రమైజ్ కాలేను.

నేను ఏ తప్పు చేయలేదు. పార్టీ కూడా నన్ను కారణం అడగలేదు.

2029 లో ఎన్నికలు వస్తాయని భావిస్తున్నా. అప్పుడు కచ్చితంగా మేము బరిలో ఉంటాం.

సాయుధ రైతాంగ పోరాటం, భూదాన్ ఉద్యమానికి నెలవైన జిల్లా భువనగిరి.

భువనగిరి కోటను ఎన్నో సార్లు ఎందరో ఆక్రమించాలని భావించనప్పటికీ ప్రజలు మాత్రం మంచి పరిపాలన అందించే వారికే అవకాశం ఇచ్చారు. భువనగిరి జిల్లాకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఎవరెస్ట్ ఎక్కిన వారికి కూడా భువనగిరి కోట మీద ట్రైయినింగ్ ఇచ్చారు. కుమ్మరి వాడలో మొల్లమంబా గారి విగ్రహాన్ని సందర్శిస్తాం.

ఆమె అంటే నాకు ప్రత్యేక అభిమానం. మహిళలు చదువుకోలేని సమయంలో కవిగా రామాయణం రాసి ఆమెను ఆమె ప్రూవ్ చేసుకున్నారు. ఆలేరు, భువనగిరి ప్రాంతంలో నీటి కరువు చాలా ఉండేది. తెలంగాణ వస్తే నీటి పారుదల రంగం ముందుకు పడుతుందని ఆశతో ఇక్కడ ప్రజలు తెలంగాణ కోసం ఉద్యమించారు.

తెలంగాణ వచ్చాక మేము పార్లమెంట్ లో ఎయిమ్స్ కావాలని ఫైట్ చేశాం.

మనకు నిమ్సనే ఎయిమ్స్‌గా మార్చారు. దేశంలోనే తొలి బ్రౌన్ ఫీల్డ్ ఎయిమ్స్ ఇది.

దాదాపు 2015 నుంచి ఇప్పటి వరకు కూడా ఇక్కడ ఎమర్జెన్సీ మందులు లేని పరిస్థితి ఉంది.

కేంద్రం నుంచి రూ.750 కోట్లు వచ్చినప్పటికీ భవన నిర్మాణాలను కాంట్రాక్టర్ లేట్ చేస్తున్నాడని చెబుతున్నారు. దీనిపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు కాంట్రాక్టర్ ను పిలిచి మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నా. ఎయిమ్స్ ద్వారా చాలా జాబ్స్ వచ్చే అవకాశం ఉంది. ఆ జాబ్స్ లో స్థానికులకే 80 శాతం వచ్చేలా మంత్రి గారు కృషి చేయాలి. ఎయిమ్స్ విజిట్ చేసిన సందర్భంగా నేను రెండే అంశాలు డిమాండ్ చేశాను. భవనాలను త్వరగా పూర్తి చేయటంతో పాటు స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు వచ్చేలా చేయాలి. ఇక ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలని మేము భువనగిరిలో ఆందోళన చేపట్టాం. ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకుండా పేద విద్యార్థులకు రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నాడు. ఫీజు కట్టని విద్యార్థులను కాలేజీల్లో యాజమాన్యం అవమానిస్తోంది.

ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం మండలిలో నేను ప్రభుత్వాన్ని నిలదీశాను.

దానికి ముఖ్యమంత్రి స్పందిస్తూ నెల నెల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తామని చెప్పారు. కానీ అన్ని మాటలు తప్పినట్లే ఈ విషయంలోనూ మాట తప్పారు.

భువనగిరి ఎల్లమ్మ వారిని మేము దర్శించుకున్నాం. అమ్మ వారి దయ వల్ల ఈ ప్రాంతంలో నేతలకు బుద్ధి రావాలని కోరుకుంటున్నా. భువనగిరి మున్సిపాలిటీ లో ఉన్న రాయగిరి ప్రజల పరిస్థితి దయనీయం. ఇప్పటికే ఆరేడు ప్రాజెక్ట్ ల కోసం ఈ ప్రాంతం ప్రజలు తమ భూములు ఇచ్చారు. మళ్లీ ట్రిపుల్ ఆర్ కోసం వారి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు.

ఇప్పుడున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉగ్రూతలూగి ఇక్కడి ప్రజలకు న్యాయం చేస్తానని మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఆయన ప్రజలకు ఇచ్చిన హామీని మర్చిపోయారు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు కూడా ప్రజలకు మాట ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవటం లేదు. అసలు రింగ్ రోడ్డు అంటే పట్టణాల చుట్టూ నుంచి వెళ్లేది. కానీ ట్రిపుల్ ఆర్ విషయంలో మాత్రం దాని విరుద్ధంగా చేస్తున్నారు. భువనగిరి, ఆలేరు, చౌటుప్పల్ ఇలా చాలా ప్రాంతాల్లో ఈ రోడ్డు ఊర్లో నుంచి వెళ్తోంది.

ట్రిపుల్‌ఆర్ ఉత్తర, దక్షిణ ప్రాంతంలో ఇప్పటికే మూడు నాలుగు సార్లు ఆలైన్ మెంట్ మార్చారు. కానీ నాయకుల అవినీతి కోసం ఆలైన్ మెంట్ ను చాలా సార్లు మార్చారు. ట్రిపుల్ ఆర్ ప్రాజెక్ట్ ఉన్న8 జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉంది. పెద్దల భూములను రక్షించేందుకు పేదల భూములను బలి పెడుతున్నారు. ఈ అవినీతిలో భాగమైన వారి పేర్లు చెబితే నన్ను బద్నాం చేస్తున్నారు. ఇన్నిసార్లు ఆలైన్ మెంట్ మార్చవద్దని హైకోర్టు ఆర్డర్ కూడా ఉంది. ఇప్పుడైనా సరే ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకోని పేదలకు అన్యాయం జరగకుండా చూడాలి. నితిన్ గడ్కరీ గారు కూడా ఈ ప్రాజెక్ట్ మున్సిపాలిటీలో నుంచి పోదు అన్నారు. బీజేపీ ఎంపీలు 9 మంది సంతకం చేసిన తర్వాత కూడా ఆలైన్ మెంట్ మార్చుతున్నారు. దీని పై జాగృతి తరఫున ఆన్ లైన్ మూమెంట్ చేస్తాం. బాధిత రైతులతో జనవరి 5 న హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తాం. ఇక ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్ లో బస్వాపూర్ చిన్న చెరువుగా ఉండే. కానీ రీ డిజైన్ లో భాగంగా చుట్టుపక్కల గ్రామాలను కలుపుకొని 5 వేల ఎకరాలు సేకరించారు. 11.7 టీఎంసీ కెపాసిటీ పెంచారు. కానీ నిర్మాణం, నీళ్లు ఇచ్చే విషయంలో ఫోర్స్ ఫుల్ గా పనిచేయలేదు. ఇప్పటి వరకు కెనాల్స్, డిస్ట్రిబ్యూటరీ ఛానెల్స్ పూర్తి కాలేదు. చుక్క నీరు కూడా రాలేదు. పైగా ఊట కారణంగా అక్కడున్న పొలాలకు నీళ్లు వస్తున్నాయి. ఇక్కడి ప్రజలకు సరైన పరిహారం అందలేదు. పైగా 96 ఎకరాలను ఎలాంటి పరిహారం ఇవ్వకుండా తీసుకున్నారు.

ప్రజాస్వామ్య దేశంలో కళ్ల ముందు ఇంతటి అన్యాయం జరగుతుంటే చూస్తూ ఊరుకోలేం.

కలెక్టర్ గారు చొరవ చూపి 96 ఎకరాల రైతులకు కూడా పరిహారం అందించాలి.

ఆలేరు లో 30 పడకల హాస్పిటల్ ను 100 పడకలుగా మార్చాలని 40 ఏళ్లుగా డిమాండ్ ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏ ప్రభుత్వం వచ్చినా సరే ఈ హాస్పిటల్ మాత్రం కట్టించలేదు. అయిన సరే ఈ పార్టీలను భరిస్తున్న ఆలేరు ప్రజలకు మాత్రం నా సెల్యూట్. ఈ ప్రాంతం హై వే కావటంతో హెవీ లోడ్ వెహికిల్స్ వస్తూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చాలా మంది ప్రాణాలు పోతున్నాయి. వెంటనే ఇక్కడ 100 పడకల హాస్పిటల్ ను కట్టాలి. ఆలేరు- జనగాం మధ్యలో కొత్త బ్రిడ్జి ని వెంటనే నిర్మించాలి.

దసరా, బతుకమ్మ వేడుకలు ఇదే ప్రాంతంలో జరుగుతాయని చెబుతున్నారు. కానీ ఈ ప్రాంతమంతా చెత్తతో నిండిపోయింది. మొత్తం క్లీన్ చేసి లైట్లను ఏర్పాటు చేయాలి. ఇక మోటకొండూరులో సర్వే నంబర్ 950 లో 600 ఫ్లాట్లు ఉన్నాయి. చామల లక్ష్మీ నరసింహా రెడ్డి అనే పెద్ద మనిషి అప్పట్లోనే ఈ భూములకు ఫార్మాలైజ్ చేశారు. కానీ ఏ ప్రభుత్వం కూడా ఇక్కడ ప్రజలకు పట్టాలు ఇవ్వటం లేదు. వాళ్లకు పట్టాలు వచ్చే వరకు కూడా జాగృతి తరఫున పోరాటం చేస్తుంటాం. చందుపట్ల కో ఆపరేటివ్ బ్యాంక్ లో 18 వందల మందికి రుణమాఫీ కాలేదు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాల రుణమాఫీ వాళ్లకు కాలేదు. ఎందుకు అని అడిగితే కలెక్టర్, అధికారులు ఎవరు సమాధానం చెప్పటం లేదు. సౌత్ ఆఫ్రికాలో ఉగ్రవాదుల చెరలో ఉన్న సుదగాని ప్రవీణ్ గారి కుటుంబంతో మాట్లాడాం.

ఉగ్రవాదులతో ఐదారు రోజుల్లో చర్చలు జరుపుతామని చెబుతున్నారు.బాలి అంబాసిడర్ గారితో ఈ అంశాన్ని నేనే ఫాలో అప్ చేస్తాను.

లింగం హోటల్ వద్ద ఛాయ్ పే చర్చా కార్యక్రమం నిర్వహించాం. డాక్టర్లు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, విద్యా వేత్తలు మాతో మాట్లాడారు.

ఇక్కడి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కావాలని వారంతా బలంగా కోరుకుంటున్నారు. ఇక సీఎస్ఆర్ ఫండ్స్ 3 కోట్లతో స్టేడియం నిర్మాణం అని చెప్పారు. కానీ ఫ్లెక్సీ మాత్రమే ఉన్నాయి. స్టేడియం లేదు. గతంలో ఉన్న ప్రజాప్రతినిధులు దీనిపై సమాధానం చెప్పాలి. స్టేడియం కోసం రాయగిరిలో పది ఎకరాలు కేటాయించారు. కానీ స్టేడియం పనులు ప్రారంభం కాలేదు. ఇక్కడి యువమిత్రులు ఆగ్రహంతో విప్లవం తెచ్చే వరకు ప్రభుత్వం స్పందించదేమో?

ఇక మేము ఇవ్వాళ స్వర్ణకారులను కలుస్తాం. వారి పరిస్థితి మాత్రం అన్యాయం. పెద్ద షాపులు వచ్చిన తర్వాత వారికి గిరాకీ లేకుండా పోయింది.

మట్టెలు, పుస్తెల కోసం మాత్రం స్వర్ణకారుల వద్దకు వెళ్లే పరిస్థితి వచ్చింది. దొంగ బంగారం పేరుతో కూడా స్వర్ణకారులను పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు. నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో అప్పటి ఎస్పీతో స్వర్ణకారులను ఇబ్బంది పెట్టవద్దని చెప్పాను. ఈ విషయంలో స్వర్ణకారులను ఇబ్బంది పెడితే వాళ్లు సైనెడ్ మింగి ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇక జియాపల్లిలో క్రషర్ కారణంగా అక్కడ ఇళ్లు డ్యామేజ్ అవుతున్నాయి. అక్కడ ప్రజలను కూడా కలవబోతున్నా. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. పోచంపల్లిలో 3 వేల 5 వందల జియో ట్యాగ్ మగ్గాలు ఉన్నాయి.

మొత్తంగా 9 వేల మంది మంది చేనేత కార్మికులు ఉన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చేనేతలకు ఇచ్చే రూ. 24 వేలు ఎగ్గొట్టింది. బీసీ రుణాలను చేనేతలకు మాఫీ చేస్తామని చెప్పి చేయలేదు.మేము ఒత్తిడి పెడితే రూ. 33 కోట్లు రిలీజ్ చేశామన్నారు. కానీ ఒక్క పైసా రాలేదు. వెంటనే రూ. 50 కోట్ల నిధులు విడుదల చేసి చేనేత లకు రుణమాఫీ చేయాలి. చౌటుప్పల్‌లో భూ నిర్వాసితులతో పాటు కెమికల్ ఫ్యాక్టరీకి బాధితులను పరామర్శిస్తాం.

ఒక్కొక్కటిగా క్షేత్రస్థాయిలో తెలుసుకుంటే చాలా సమస్యలు ఉన్నాయి.

ప్రభుత్వాల నిర్లక్ష్యం కొట్టిచ్చినట్లు కనబడుతోంది. భువనగిరి లో లక్షా కు పైగా ఎకరాలకు నీళ్లిస్తామని లక్ష్యం పెట్టుకొని ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు.






## వెంకటమ్మ మల్లయ్య గౌడ్‌ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి,కేహెచ్ఆర్

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల కు చెందిన నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డిలు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, నాయిని రాం రెడ్డి, విద్యార్థి యువజన విభాగం నాయకులు దండు నవీన్, నోముల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేరీ క్రిస్మస్ వేడుకలు

**గట్టుప్పల, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో క్రిస్టియన్ ప్రార్థన మందిరంలో బుధవారం మండల పాస్టర్స్ కమిటీ ఆధ్వర్యంలో మెర్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రాములు మాట్లాడుతూ ముందుగా క్రిస్టియన్ సోదరీ సోదరీ





మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రేమ శాంతికి ప్రతీక ఏసుప్రభువు అని ప్రపంచంలోనే ఎక్కువ దేశాలు జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని తెలిపారు. ప్రజలు అన్ని మతాలను గౌరవించుకుంటూ సమాజంలోని వ్యక్తుల మధ్య ప్రేమ సంబందాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రములో సర్పంచులు నామని జగనాదం, సింగం వెంకటేశ్వర్లు, రావుల రమేష్, పంకేర్ల ప్రబకార్ డిప్యూటీ తహశీల్దార్ సుకన్య, పాస్టర్ లక్ష్మయ్య అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలకు అండగా

# ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ భవనాలు

**రూ.10 లక్షల వ్యయంతో ప్రతి గ్రామంలో మహిళా భవనాలు**

**200 గజాల్లో, 552 చదరపు అడుగుల్లో మహిళా భవనాలు**

**గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు**

**హైదరాబాద్,డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. స్వయం సహాయక సంఘాలు, ఫెడరేషన్‌లకు శాశ్వత వేదికగా నిలిచే భవనాల నిర్మాణానికి సవరించిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. గ్రామస్థాయిలో మహిళా సంఘాల బలోపేతానికి ఇది చారిత్రాత్మక ముందడుగు అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

గ్రామ స్థాయిలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో గ్రామ సంస్థలు (VOలు), ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ల కోసం శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలని మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వానికి ఎంతో కాలంగా విజ్ఞప్తి చేస్తున్న నేపథ్యంలో నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఒక్కో భవనానికి గరిష్టంగా రూ.10 లక్షల వరకు వ్యయం చేయనున్నారు. 200 గజాల్లో, కనీసం 552 చదరపు అడుగుల్లో భవనం ఉండేలా డిజైన్ సిద్ధం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. "గ్రామీణ మహిళలు కేవలం పొదుపు సంఘాలకే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి, నిర్ణయాధికార కేంద్రాలుగా ఎదగాలి. అందుకే ప్రతి గ్రామంలో ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ భవనం ఉండాలి. మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. దశల వారిగా అన్ని గ్రామాల్లో ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ భవనాలు నిర్మించనున్నారు.



అయితే గ్రామ సభ తీర్మానం ఆధారంగా ప్రతిపాదనలు మండల, జిల్లా స్థాయిల ద్వారా జిల్లా కలెక్టర్ అనుమతితో పనులు చేపట్టనున్నారు. నిర్మాణ పనులను పీఆర్ ఇంజినీరింగ్ సిబ్బంది పర్యవేక్షణలో పూర్తిచేస్తారు. ఉపాధీ హామీ నిధులతో చేపట్లే ఈ పనులకు సామాజిక తనిఖీ తప్పనిసరిగా నిర్వహించనున్నారు. భవన నిర్మాణ పనులు పూర్తైన ఆరు నెలలలోపు సోషల్ ఆడిట్ పూర్తి చేయాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఈ మార్గదర్శకాలను జిల్లా కలెక్టర్లు, పీఆర్ ఆర్ డీ అధికారులు కచ్చితంగా అమలు చేసి, మహిళా సంఘాల బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

# డ్రగ్స్ వినియోగం మీద ఉక్కుపాదం

- ఇన్సిడెంట్ ఫ్రీ ఇయర్
- మంచి వాతావరణంలో వేడుకలు: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్
- మైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు
- నూతన సంవత్సర వేడుకల్లో ఔట్ డోర్ ఈవెంట్లలో డీజే కు అనుమతి లేదు
- రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్



**హైదరాబాద్,డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాచకొండ పరిధిలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి ఈ రోజు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ రాచకొండ పరిధిలోని పబ్ లు, బార్లు, రెస్టారెంట్స్, ఫామ్ హౌస్ లు, వైన్ షాపులు, ఈవెంట్ ఆర్గనైజేషన్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పరిధిలోని డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..

ఇన్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్ గా జరుపుకోవాలని కోరుకుంటున్నాను. ఆరోజు ఒక్క యాక్సిడెంట్ కూడా జరగకూడదు.. ఏ ప్రాణం పోగుడదు, భూమి పై రక్తం చిందకూడదనీ కోరుకుంటున్నా అన్నారు.

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. ఈ వేడుకలలో ప్రజలు, యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని, కాబట్టి శాంతి భద్రతల సమస్య రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ట్రాఫిక్, ఎస్ఓటి, షి టీమ్స్, పెట్రోలింగ్ వంటి పోలీసు బృందాలు వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, నేరాలు జరగకుండా విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. ఔట్ డోర్ కార్యక్రమాలు జరిగే చోట డీజే బాక్సులకు అనుమతి లేదని, ఎటువంటి బాణసంచా కాల్చడానికి వీల్లేదని, పరిమితికి మించి ఈవెంట్‌లోకి ప్రేక్షకులను అనుమతించకూడదని సూచించారు. మహిళలపై ఎటువంటి వేధింపులు జరగకుండా నిరోధించడానికి తమ షి టీమ్ బృందాలు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి తమ బృందాలు తనిఖీలు చేస్తారని, నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. పబ్‌లు, బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయం లోపు మూసి వేయాలని, మైనర్ యువతకు మద్యం అమ్మే దుకాణాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనాల పార్కింగ్ కు సరైన ఏర్పాట్లు చేయాలని, షాపులు, పబ్ లు, రెస్టారెంట్ ల పరిసరాల్లో సీసీటీవీ లు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నగర శివార్లలో ఉండే ఫామ్ హౌస్ లలో ఏర్పాటు చేసే కార్యక్రమాలు కూడా నిబంధనలకు లోబడి ఉండాలని, ఎటువంటి డ్రగ్స్ వినియోగం జరగకూడదని, మహిళలతో అసభ్యకర డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించకూడదన్నారు. రోడ్ల మీద ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రంకెన్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా మరియు ఎటువంటి బైక్ రేసులు చేయకుండా ఉండేందుకు నిర్దేశిత సమయం పాటు తాత్కాలికంగా ఫ్లై ఓవర్ లను మూసివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి ఐపీఎస్, ఎల్ బి నగర్ డీసీపీ అనురాధ ఐపిఎస్, మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్ ఐపీఎస్, యాదాద్రి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఐపిఎస్, ఎస్ఓటి డీసీపీ రమణ రెడ్డి, డీసీపీ అడ్మిన్ ఇందిర, ఎస్బి డీసీపీ జి నరసింహారెడ్డి, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## సామాజిక సందేశంతో వస్తోన్న దండోరా

గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, 'మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసిండ్రా ఆ దేవుడు..' అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.



## ఆనాటి ఘటనలు తలచుకుంటేనే భయమేస్తోంది
## నటి రాధికా ఆప్టే సంచలన వ్యాఖ్యలు

బాలీవుడ్‌తో పాటు సౌత్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సినీ రంగంలో తన ఇరవై ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న వివక్ష అలాగే బాడీ షేమింగ్ గురించి ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ రోజులు గుర్తుకు వస్తే ఇప్పటికీ తన గుండె ఆగిపోయినంత పని అవుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 2000వ దశకం చివరలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్ని దక్షిణాది సినిమాల్లో నటించాల్సి వచ్చిందని, అప్పుడు షూటింగ్ సెట్స్‌పై ఉన్న పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండేవని ఆమె పేర్కొన్నారు. ఒక చిన్న ఊరిలో జరిగిన షూటింగ్ సమయంలో సెట్ అంతా మగవారే ఉండేవారని, అక్కడ తన శరీరాకృతి గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసేవారని రాధిక వెల్లడిరచారు. సెట్‌లో ఉన్నవాళ్లు నా బమ్స్ మరియు బ్రెస్ట్స్ దగ్గర ప్యాడిరగ్ పెంచమని అడిగేవారు. 'అమ్మా... మోర్ ప్యాడిరగ్' అని పిలిచేవారు. ఆ మాటలు విన్నప్పుడు తనకు నవ్వాలో ఏడవాలో అర్థమయ్యేది కాదని రాధికా వాపోయింది. అప్పట్లో తనకు రక్షణగా మేనేజర్లు, ఏజెంట్లు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా ఆ మానసిక వేదనను అనుభవించానని, ఆ పరిస్థితులు తనను ఇప్పటికీ మానసిక గాయానికి గురిచేస్తాయని ఆవేదన చెందారు. హిందీ పరిశ్రమలో కూడా కొందరు ప్రభావవంతమైన వ్యక్తుల ప్రవర్తన నచ్చక తానంతట తానే పెద్ద ప్రాజెక్టుల నుంచి తప్పకున్నానని, ఒకవేళ వారి పేర్లు బయటపెడితే ప్రపంచమంతా షాక్ అవుతుందని ఆమె తెలిపింది. పరిశ్రమలో ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలు కూడా వ్యవస్థను మార్చడానికి ప్రయత్నించకపోవడం విచారకరమని అభిప్రాయపడిన రాధికా ఆప్టే, ప్రస్తుతం తన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్' జీ5లో స్ట్రీమ్ అవుతున్న సందర్భంగా ఈ విషయాలను పంచుకుంది.

## నెట్‌ఫ్లిక్స్‌లోకి వస్తోన్న ఆంధ్రా కింగ్ తాలూకా

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే..తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలు పెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.



## బిర్యానీ పాత్రలో సంపూర్ణేశ్ బాబు

నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. 'హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు' అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది.



## మళయాల దర్శకుడు, నటుడు శ్రీనివాసన్ కన్నుమూత

మలయాళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటుడు, దర్శకుడు, స్క్రీన్ ప్లే రచయిత శ్రీనివాసన్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. నటుడిగా, దర్శకుడిగా, కథా రచయితగా ఐదు దశాబ్దాల పాటు కేరళ చిత్ర పరిశ్రమకు ఆయన సేవలు అందించాడు. 'వడక్కునోక్కియంత్రం', 'చింతవిశిష్టాయ శ్యామల' వంటి చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా రాష్ట్ర, జాతీయ అవార్డులను కూడా అందుకున్నారు. శ్రీనివాసన్ ఇద్దరు కుమారులు వినీత్ శ్రీనివాసన్, ధ్యాన్ శ్రీనివాసన్ కూడా మలయాళ చిత్ర పరిశ్రమలో నటులుగా, దర్శకులుగా రాణిస్తున్నారు. శ్రీనివాసన్ మృతి పట్ల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, నటులు మోహన్‌లాల్, మమ్ముట్టి సహా పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.




## వెన్నులో వణుకుపుట్టిస్తోన్న ఈషా
### 25న వస్తోన హారర్ థ్రిల్లర్

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థ్రిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు ముందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**